మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ   ఎడిటర్ : నంద కిషోర్   సంపుటి : 08   సంచిక : 91   శుక్రవారం   12 - 09 - 2025   పేజీలు: 8   వెల: 4

## నిస్వార్థ..సేవకుడు



4లో..

### మంత్రి నారా లోకేష్ కృషి

## అభినందనీయం

- ఆయన చొరవతోనే నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు
- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



మనగళం, ప్రత్యేక ప్రతినిధి : తెలుగు వారికి అపద అనే పదం వినబడితే చాలు నన్ను దాటి వారిని టచ్ చేయాలనే విధంగా ఆపదకే అడ్డుగా నిలిచారు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. నేపాల్ లో జరుగుతున్న మారణహోమంలో తెలుగు ప్రజలు ఉన్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ బాధ్యతను మంత్రి నారా లోకేష్ కు అప్పగించడం జరిగిందన్నారు. నారా లోకేష్ అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన ఏపీ సచివాలయానికి చేరుకొని, రియల్టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారన్నారు. నేపాల్ లోని బాధితులతో నారా లోకేష్ స్వయంగా మాట్లాడి ధైర్యం చెప్పారని, ఎక్కడెక్కడ ఉన్నారో లొకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం

2 లో..



## అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి రూ. 5 కోట్లు జమ

- జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా నివాళులు
- గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- సోషల్ మీడియాలో స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

మన గళం, అమరావతి : జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో అటవీ అమరవీరుల కుటుంబాల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు వారి సంక్షేమ నిధికి రూ. 5 కోట్లను జమ చేసినట్టు వెల్లడించారు. ఇందుకు గాను సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అడవులను, వన్యప్రాణులను కాపాడే క్రమంలో తమ ప్రాణాలను అర్పించినవారిని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. వారి ధైర్య సాహసాలను స్మరించడం మనందరి

2 లో..

### ఇండియా కూటమిలో క్రాస్ ఓటింగ్

## జరిగిందన్న ఆరోపణలు



- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విపక్ష కూటమికి ఎదురుదెబ్బ
- ఎన్డీఏ అభ్యర్థికి సంఖ్యాబలం కన్నా 14 ఓట్లు ఎక్కువ
- జరిగిందంతా దేశం చూసిందన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి

మన గళం, న్యూఢిల్లీ : ఉపరాష్ట్రపతి ఎన్నికల ఫలితాలు విపక్ష ఇండియా కూటమిలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఎన్డీఏ అభ్యర్థికి ఊహించిన దానికంటే 14 ఓట్లు అదనంగా లభించడంతో కూటమి ఐక్యతపై మరోసారి సందేహాలు మొదలయ్యాయి. ఈ పరిణామం జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు

2 లో..

### నేపాల్ రాజకీయ

## సంక్షోభానికి తెర



### తాత్కాలిక ప్రభుత్వ సారథిగా కుల్మన్ ఘీసింగ్

మన గళం డెస్క్ : నేపాల్‌లో హింసాత్మక నిరసనలతో నెలకొన్న రాజకీయ సంక్షోభానికి తాత్కాలికంగా తెరపడింది. యువత (జెన్-జి) చేపట్టిన ఉద్యమం తీవ్రరూపం దాల్చడంతో ఓలి ప్రభుత్వం కుప్పకూలింది. దీంతో దేశాన్ని ఎన్నికల వరకు నడిపేందుకు ఏర్పాటైన అపద్ధర్మ ప్రభుత్వ సారథిగా ప్రముఖ ఇంజనీర్, నేపాల్ విద్యుత్ అథారిటీ అధిపతి

2 లో..

# రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

- ఇది ఓర్వలేక ప్రభుత్వంపై ఇష్టానుసారంగా తప్పుడు వార్తలు
- నిబంధనల మేరకే సంస్థలకు భూముల కేటాయింపులు
- అసత్య వార్తలు రాసినంత మాత్రాన అభివృద్ధిని అడ్డుకోలేరు
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్

మనగళం, ప్రత్యేక ప్రతినిధి : తమ ప్రభుత్వంలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు తప్పకుండా కల్పిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. అమరావతిలోని సచివాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏపీఐఐసీ ద్వారా ఇష్టానుసారంగా పలు సంస్థలకు భూములు కట్టబెట్టేస్తున్నారని, ఇటీవల సాక్షి పేపర్లో కథనాలు రావడాన్ని మంత్రి టి.జి భరత్ ఖండించారు. ప్రభుత్వ నిబంధనలను అనుగుణంగానే పరిశ్రమలు పెట్టే సంస్థలకు భూకేటాయింపులు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సీఎం చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. 15 నెలల్లో 11 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం విధానాల వల్ల ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారులు ముందుకు రాని పరిస్థితి ఏర్పడితే.. తమ ప్రభుత్వం వచ్చాక పూర్తి అను కూల వాతావరణం కల్పించి పారిశ్రామి కవేత్తలను ఏపీలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్‌తో ఏపీకి వచ్చేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నట్లు చెప్పారు. రాష్ట్రానికి ప్రాజెక్టులు తీసుకొచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, తమ టీం ఎంతో కష్టపడుతుందన్నారు. ఈ.డీ.బీని గత ప్రభుత్వం తుంగలో తొక్కేసిందని, తమ ప్రభుత్వం వచ్చాక సెట్ చేశామన్నారు. ఒక కంపెనీకి భూములు ఇచ్చేయడం



అంత ఈజీగా జరిగిపోదని, అందుకు ఎన్నో నిబంధనలు ఉంటాయన్నారు. ఆ కంపెనీ పెట్టుబడి, ఉద్యోగావకాశాలు అన్నింటినీ పరిగణలోకి తీసుకుంటామన్నారు. పరిశ్రమ నిర్మాణం పూర్తి చేసిన తర్వాతనే సేల్ డీడ్ కంప్లీట్ అవుతుందన్నారు. ఇఫ్కో కిసాన్ అనేది కోఆపరేటివ్ సొసైటీ అని తెలిపారు. 5 కోట్ల మంది రైతులు ఈ సొసైటీలో ఉన్నారన్నారు. తమ ప్రభుత్వం తెచ్చిన పార్క్ పాలసీ కింద ఇఫ్కో అప్లై చేసుకోవడం జరిగిందన్నారు. ఇక్కడ రూ. 10వేల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని, దాదాపు 70 వేల మందికి ప్రత్యక్ష్యంగా, పరోక్షంగా ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. వేలాదిగా ఉద్యోగాలు వచ్చే ఈ కోఆపరేటివ్ సొసైటీపై అనవసరంగా తప్పుడు కథనాలు రాశారన్నారు. వీటి ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించాలను కున్నారన్నారు. ఈ విషయంలో తప్పేము ందో రాసిన పేపర్,

2 లో..



## రష్యా సైన్యంలో చేరొద్దు

- భారతీయులకు కేంద్రం కీలక సూచన

మన గళం, న్యూఢిల్లీ : ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో కొందరు భారతీయులు రష్యా సైన్యం తరఫున పనిచేస్తున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. రెండు దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధంలో రష్యా సైన్యం తమ తరఫున పోరాడేందుకు బలవంతంగా వినియోగించుకుంటోందంటూ పలువురు బాధితులు ఇప్పటికే తమ ఆవేదన

2 లో..

## ప్రజలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ముందు ఉంటుంది

- నేపాల్ లో చిక్కుకున్న రాష్ట్ర ప్రజలను సురక్షితంగా తీసుకురావడానికి మంత్రి లోకేష్ చేసిన కృషి అభినందనీయం
- ఎంపీ బస్తిపాటి నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : ప్రపంచం వ్యాప్తంగా ఉన్న రాష్ట్ర ప్రజలకు ఎప్పుడు ఎక్కడ ఆపద వచ్చినా వారిని ఆదుకోవడానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందు ఉంటుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. నేపాల్ లో జరుగుతున్న మారణహోమంలో రాష్ట్ర ప్రజలు చిక్కుకున్నా రన్న విషయం తెలియగానే మంత్రి


2 లో..

### డయేరియా బాధితులకు మెరుగైన వైద్య

## సహాయం అందించండి

- విజయవాడలో పెరిగిన డయేరియా కేసులు - సమస్య ఎందుకు వచ్చిందనేది గుర్తిస్తున్నాం






మన గళం, విజయవాడ : విజయవాడలో డయేరియా కేసులు ఒక్కసారిగా పెరగడం సంచలనం రేపింది. రాజరాజేశ్వరిపేటలో వాంతులు, విరోచనాలతో ప్రజలు బాధపడుతుండడంతో ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించింది. ఈ మేరకు బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కాగా, ఈ సమస్య ఎందుకు వచ్చిందనేది గుర్తిస్తున్నామని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా తెలిపారు. ఆర్ఆర్ పేటలో ఇంటింటి సర్వే చేసినట్టు తెలిపారు. సమస్య ఎందుకు వచ్చిందనేది గుర్తిస్తున్నామని, ఎక్కడా ప్రాణ నష్టం జరగలేదని, వదంతులు నమ్మవద్దని, బాధితులకు ప్రభుత్వం అన్ని

2 లో..

### మహారాష్ట్ర గవర్నర్ బాధ్యతల నుంచి

## తప్పుకున్న సీపీ రాధాకృష్ణన్



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో సీపీ రాధాకృష్ణన్ మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. ప్రస్తుత గుజరాత్ గవర్నర్ అచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్ బాధ్యతలను అప్పగిం చారు. రేపు ఉపరాష్ట్రపతి ప్రమాణస్వీకార

2 లో..

## ఇండియా కూటమిలో క్రాస్ ఓటింగ్ జరిగిందన్న ఆరోపణలు

రాగా, ఇండియా కూటమి తరఫున బరిలో నిలిచిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు మాత్రమే లభించాయి. వాస్తవానికి ఎన్డీఏకు ఉన్న సంఖ్యాబలం కంటే 14 ఓట్లు ఎక్కువగా పోలవ్వడంతో విపక్షాల శిబిరంలో క్రాస్ ఓటింగ్ జరిగిందని స్పష్టమైంది. ఈ ఫలితాలు ఇండియా కూటమిలోని పార్టీల మధ్య తీవ్ర అపనమ్మకాన్ని సృష్టించాయి. ఈ పరిణామాలపై ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్పందించారు. క్రాస్ ఓటింగ్ గురించి తాను ప్రత్యేకంగా మాట్లాడబోనని, జరిగిందంతా దేశ ప్రజలు గమనించారని ఆయన వ్యాఖ్యానించారు. పదవుల కోసం పార్టీల్లో చేరాల్సిన అవసరం తనకు లేదని ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడుతూ ఆయన స్పష్టం చేశారు. పోలింగ్‌లో కొన్ని ఓట్లు చెల్లుబాటు కాకపోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని ఆయన అన్నారు. మరోవైపు ఈ క్రాస్ ఓటింగ్ వ్యవహారం ఇండియా కూటమిలో అంతర్గత ఆరోపణలకు దారి తీసింది. ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ఒకరిపై ఒకరు అనుమానాలు వ్యక్తం చేసుకుంటున్నాయి. ఆర్జేడీ, జేఎంఎం, శివసేన (యూబీటీ) పార్టీలకు చెందిన కొందరు ఎంపీలు కూడా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడి ఉండవచ్చని జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇదే సమయంలో, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోశాయి. "మనస్సాక్షితో ఓటు వేసిన ఇండియా కూటమి ఎంపీలకు ప్రత్యేక ధన్యవాదాలు" అని ఆయన పేర్కొనడం విపక్షాలను ఇరకాటంలో పడేసింది. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామం రాహుల్ గాంధీ వ్యూహాలకు, కూటమి ఐక్యతకు పెద్ద సవాలుగా మారిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## నేపాల్ రాజకీయ సంక్షోభానికి తెర




కుల్మన్ ఘీసింగ్ ఎంపికయ్యారు. దేశంలో విద్యుత్ కోతలకు చరమగీతం పాడిన వ్యక్తిగా, అవినీతి మరకలేని స్వచ్ఛమైన నేతగా ఆయనకు మంచి పేరుంది. అవినీతి, అసమర్థ పాలనకు వ్యతిరేకంగా జెన్-జి యువత చేపట్టిన ఉద్యమం తీవ్ర రూపం దాల్చడంతో ఓలి ప్రధాని పదవి నుంచి తప్పుకోగా, నిరసనకారులు పార్లమెంటు భవనానికి నిప్పుపెట్టారు. ఈ అనూహ్య పరిణామాల నేపథ్యంలో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు చర్చలు జరిగాయి. తొలుత ఖాట్మండు మేయర్ బాలెన్ షా, మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీలా కార్కి పేర్లు బలంగా వినిపించాయి. రాజ్యాంగ, న్యాయపరమైన అడ్డంకులతో పాటు, తన వయసు కూడా సహకరించదని సుశీలా కార్కి తప్పుకున్నారు. దీంతో అందరికీ ఆమోదయోగ్యుడైన కుల్మన్ ఘీసింగ్‌కు దేశ నాయకత్వ బాధ్యతలు అప్పగించారు. మంగళవారం నుంచి నిరసనలు ఉగ్రరూపం దాల్చడంతో దేశ పాలనా పగ్గాలను సైన్యం చేపట్టింది. నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్ జెన్-జి ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలతో చర్చలు జరిపారు. తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటులో తమను కూడా భాగస్వాములను చేయాలని కొంతమంది యువకులు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌ను కోరినట్లు స్థానిక మీడియా పేర్కొంది.

## రష్యా సైన్యంలో చేరొద్దు

వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై కేంద్రం తాజాగా స్పందించింది. ఈ మేరకు కీలక సూచన చేసింది. రష్యా సైన్యం ఆఫర్లు ప్రమాదకరమని హెచ్చరించింది. భారతీయులు రష్యా సైన్యంలో చేరొద్దంటూ సూచించింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. రష్యా సైన్యంలో భారతీయ పౌరులను నియమించుకున్నట్లు వస్తున్న నివేదికలు ప్రభుత్వం దృష్టికి వచ్చినట్లు ప్రకటనలో తెలిపారు. రష్యా సైన్యంతో పనిచేయడం వల్ల కలిగే ప్రమాదాల గురించి ఇప్పటికే ప్రభుత్వం పలుమార్లు హెచ్చరించిందని చెప్పారు. రష్యా సైన్యంలో చేరేందుకు ఇచ్చే ఆఫర్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే అక్కడ పనిచేస్తున్న వారిని వెనక్కి పంపించాలని కోరుతూ మాస్కో అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. అంతేకాదు బాధిత కుటుంబ సభ్యులను సంప్రదిస్తున్నట్లు పేర్కొన్నారు.

## మహారాష్ట్ర గవర్నర్ బాధ్యతల నుంచి తప్పుకున్న సీపీ రాధాకృష్ణన్



కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే తరపున బరిలోకి దిగిన సీపీ రాధాకృష్ణన్ 152 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన విషయం తెలిసిందే. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలవగా రాధాకృష్ణన్‌కు అనుకూలంగా 452 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 781 ఎంపీల్లో 767 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 14 మంది ఎంపీలు గైర్హాజరయ్యారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నిక అనంతరం సీపీ రాధాకృష్ణన్ మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి తప్పుకున్నారు. దీంతో, మహా గవర్నర్ బాధ్యతలను రాష్ట్రపతి ముర్ము ఆచార్య దేవవ్రత్‌కు బదిలీ చేశారు. ఇక సీనియర్ నేత దేవవ్రత్ ఆగస్టు 2015 నుంచి జులై 2019 వరకూ హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా పనిచేశారు. జులై 2019 నుంచి గుజరాత్ గవర్నర్‌గా సేవలందిస్తున్నారు.

# మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయం

చేయించారన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ సెంటర్ ఏర్పాటు చేయడం, నేపాల్లో చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా లోకేష్ చర్యలు తీసుకున్నారని అభినందించారు. మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను మంత్రి నారా లోకేష్ చాటి చెప్పారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం అండ, సమన్వంతో ఈ ఆపదలో ఉన్న ఒక్కొక్కరినీ సురక్షితంగా రక్షించడానికి నారా లోకేష్ పక్కా వ్యూహంతో ముందుకు కదిలారని వివరించారు. నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశంసించారు.

**తెలుగువారికి అండగా.....**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి ఎప్పుడు ఎక్కడ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం నారా లోకేష్ ద్వారా మరోసారి స్పష్టమైందని ఎంపీ తెలిపారు. నేపాల్లో తెలుగువారు చిక్కుకున్నారని తెలిసిన మరుక్షణమే అనంతపూర్ పర్యటన రద్దు చేసుకుని ఆగమేఘాల మీద అమరావతికి వచ్చి ఆఖరి ప్రయాణికుడి వరకు స్వస్థలాలకు తీసుకువచ్చే బాధ్యతలు తీసుకున్నారన్నారు. కంబోడియా సైబర్ స్కామ్ (జూన్ 2025) మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆది బాబు వంటి తెలుగు యువకులను రక్షించడంలో లోకేష్ కృషి మరువలేనిదన్నారు.

నేపాల్లో తెలుగువారు చిక్కుకుంటే వైసీపీ అధినేత జగన్ రెడ్డి నుంచి కనీస స్పందన లేదని, కనీసం మానవతాదృక్పథంతో కూడా వ్యవహరించలేదని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విమర్శించారు. గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడం, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని స్వదేశానికి తీసుకురావడంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించారని గుర్తు చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇప్పుడు నేపాల్ నుంచి తెలుగువారికి సురక్షితంగా తీసుకురావడంలో తండ్రి చూపిన ఆదర్శ బాటలో నారా లోకేష్ నడిచారని కొనియాడారు.

## అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి రూ. 5 కోట్లు జమ

బాధ్యత. వారి త్యాగం రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకం. ఈ రోజు జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘన నివాళులు అర్పిస్తున్నాను. గతంలో ఇచ్చిన హామీ మేరకు అమరవీరుల అటవీ అధికారుల కుటుంబాల సంక్షేమం కోసం రూ. 5 కోట్ల నిధులను కూటమి ప్రభుత్వం జమ చేయడం జరిగింది. దీనికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అటవీ రక్షకుల భద్రత కోసం ఆధునిక ఆయుధాలు, రక్షణ సామాగ్రి, కమ్యూనికేషన్ సదుపాయాలు, వాహనాలను అందించడంతోపాటు, అత్యవసర పరిస్థితుల్లో స్వీయరక్షణ, అక్రమ కార్యకలాపాలను ఎదుర్కోవడం, సవాళ్లను అధిగమించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. అడవులు మన జాతి సంపద. వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## డయేరియా బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించండి

విధాలుగా అండగా ఉంటుందని బొండా ఉమా హామీనిచ్చారు. ఇక, మంత్రి నారాయణ మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడారు. తక్షణ చర్యలకు ఆదేశించారు. డయేరియా కేసులపై సీఎం చంద్రబాబు ఫోన్ చేసి వివరాలు అడిగారని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారని తెలిపారు. డయేరియా కేసులు వెలుగులోకి వచ్చిన వెంటనే మున్సిపల్, వైద్యారోగ్య అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించారని తెలిపారు. ఇప్పటికే చాలా మందికి వాంతులు, విరేచనాలు తగ్గాయని, హాస్పిటల్ నుంచి కొంతమంది డిశ్చార్జ్ అయ్యారని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఇప్పటికే ఒకసారి నీటి శాంపిల్స్ పరీక్షించారని, ఎలాంటి సమస్యా లేదని తేలిందని తెలిపారు. తాగునీటి పైప్ లైన్‌లో డ్రైన్ వాటర్ ఎక్కడైనా కలుస్తోందేమో అనేది కూడా పరీక్షిస్తున్నామన్నారు. ప్రస్తుతం బాధితుల అందరి ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు.



## ప్రజలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ముందు ఉంటుంది

నారా లోకేష్ అఘా మేఘాల పై స్పందించిన తీరు అభినందనీయమన్నారు. రియల్ టైం గవర్నెన్స్ వార్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు బాధితులతో మాట్లాడుతూ సహాయక చర్యలు అందించారన్నారు. బాధితులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంలో తీవ్రంగా కృషి చేసిన లోకేష్, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను చాటి చెప్పారన్నారు. గతంలోనూ చంద్రబాబు, లోకేష్ లు ఉత్తరాఖండ్ వరదల్లో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయన రాష్ట్ర ప్రజలను రాష్ట్రానికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఇక ప్రభుత్వం పై పదే పదే విమర్శలు చేసే వైసీపి అధినేత జగన్, నేపాల్ లో రాష్ట్ర ప్రజలు చిక్కుకుంటే కనీసం స్పందించకపోవడం సిగ్గు చేటన్నారు.



# శ్యామలరావు నుంచి బాధ్యతల స్వీకరణ

మన గళం, తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా రెండోసారి అవకాశం రావడం తన బాధ్యతను మరింత పెంచిందని అనిల్‌కుమార్ సింఘాల్ అన్నారు. బదిలీపై వెళ్తున్న శ్యామలరావు నుంచి బుధవారం ఆయన శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడిగా, సెక్రటరీ ఎక్స్ అఫీషియోగా ఆయనతో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ప్రమాణం చేయించారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆలయం వెలుపల నూతన ఈవో మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో ఆయన తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా రెండోసారి బాధ్యతలు స్వీకరించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. ఉత్తర్వులు వెలువడిన అనంతరం సీఎంను కలిసి సలహాలు తీసుకున్నట్లు వివరించారు. ఏడాదిగా లడ్డూ, అన్నప్రసాదాల్లో నాణ్యత మెరుగుపడిందని అన్నారు. శ్రీవారి ఆలయ పవిత్రతను కాపాడేందుకు, సాధారణ భక్తులకు న్యాయం చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపైనా దృష్టి సారిస్తామని వెల్లడించారు. ఇతర రాష్ట్రాల రాజధానుల్లోనూ శ్రీవారి ఆలయాలు నిర్మించే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల సూచనలు స్వీకరించి తిరుమల తిరుపతి దేవస్థానంలో సేవలు మరింత మెరుగుపరుస్తామని ఆయన తెలిపారు. టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్, ప్రశాంతి, సోమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనిల్‌కుమార్ సింఘాల్ మొదటిసారి మే 2017 నుంచి అక్టోబర్ 2020 వరకు మూడు సంవత్సరాల నాలుగు నెలలు సేవలందించే అవకాశం వచ్చిందని ఆయన చెప్పారు. గత సంవత్సరం నుంచి లడ్డూ, అన్నప్రసాదాల క్వాలిటీ మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. కాలినడకన తిరుమల చేరుకుని: బాధ్యతల స్వీకారానికి ముందు అనిల్‌కుమార్ సింఘాల్ అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు చేరుకున్నారు.



నడకమార్గంలో భక్తులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం శ్రీపద్మావతి అతిథిగృహం వద్ద నూతన ఈవోకు అదనపు ఈవో వెంకయ్యచౌదరి స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడును సింఘాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు పూర్వ ఈవో శ్యామలరావును ఛైర్మన్ సత్కరించారు.

## రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

రాయించిన వారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక హెచ్.ఎఫ్.సి.ఎల్ ఎంతో పెద్ద కంపెనీ అన్నారు. ఈ కంపెనీ టెలికాం, బ్రాడ్ బ్యాండ్, 5జీ సొల్యూషన్స్, స్మార్ట్ సిటీస్, రక్షణ రంగాల్లో దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలుస్తోందని, ఈ కంపెనీకి ఒక ఎకరాన్ని రూ. 7 లక్షల చొప్పున కేటాయించినట్లు తెలిపారు. ఈ కంపెనీ ద్వారా రాయలసీమ ప్రాంతంలో వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇక అలీప్ లాంటి పెద్ద ఆర్గనైజేషన్ పై ఇష్టానుసారంగా వార్తలు రాశారన్నారు. హైదరాబాద్‌లో 10 వేల మంది ఈ ఆర్గనైజేషన్ కింద పనిచేస్తున్నారన్నారు. ఈ కంపెనీకి ప్రభుత్వ నిబంధనల మేరకే భూములు కేటాయించినట్లు చెప్పారు. ఎక్కడా నిబంధనలు అతిక్రమించలేదన్నారు. ఇక వరాహా అక్వా ఫార్మ్స్‌కు భూకేటాయింపులు చేశారన్న దానిలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. వారి సొంత భూమినే ప్రభుత్వం తెచ్చిన ప్రైవేట్ పార్క్స్ పాలసీ కింద డెవలప్ చేస్తామని ముందుకొచ్చిట్లు చెప్పారు. జె కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ వారు భూమిని ఎన్.సి.ఎల్.టి నుండి వేలంలో దక్కించుకున్నారన్నారు. ఏపీఐఐసీ భూములు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వంలో దెబ్బతిన్న రాష్ట్రం ఇమేజ్‌ను సీఎం చంద్రబాబు నాయుడు సెట్ చేస్తున్నారన్నారు. పారిశ్రామికవేత్తలను ఎంతో ఒప్పించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా తాము కృషి చేస్తున్నామన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని వారి పత్రికల్లో ప్రజలకు ఉపయోగపడే వార్తలు రాయించాలన్నారు. లేదంటే వారికి ప్రజలు ఎప్పటికీ విశ్వసించరన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి తప్పుడు వార్తలు రాసే సాక్షి పేపర్, ఛానల్‌ను బ్యాన్ చేయించాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి టీజీ వివరించారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# భక్త కనకదాసు విగ్రహం ధ్వంసం చేయడాన్ని ఖండించిన ఎంపీ నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా, ఆలూరు మండలం, మనేకుర్తి గ్రామంలో భక్త కనకదాసు విగ్రహం ధ్వంసం చేయడాన్ని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఖండించారు. ఘటన పై గ్రామస్తులతో ఫోన్ లో మాట్లాడిన ఆయన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న గ్రామంలో గొడవలు సృష్టించేందుకు కొందరు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కనకదాసు విగ్రహం పై దాడి చేసిన వారు ఎవరైనా ఊపేక్షించేది లేదని హెచ్చరించారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరారు.

# కేఎంసీలో పెరిగిన జనరల్ మెడిషన్ పీజీ సీట్లు

మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ మెడికల్ కాలేజీ యందు జనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన పీజీ సీట్లు ప్రస్తుతం 20 ఉన్నాయని, అదనంగా 9 సీట్లు కు నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతి లభించిందని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెరిగిన సీట్లు ఈ విద్యా సంవత్సరం నుండే అందుబాటులోకి వస్తాయని, ఈ సీట్ల కోసం ప్రత్యేకంగా జనరల్ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. శ్రీరాములు ను ప్రత్యేకంగా డిల్లీకి పంపి ప్రక్రియ పూర్తి చేయించడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ సర్జరీ, స్టేట్ క్యాన్సర్ మొదలగు విభాగాల్లో అదనపు పేజీ సీట్ల కొరకు ప్రతిపాదనలు పంపామని, వచ్చే సంవత్సరం అవి కూడా అందుబాటులో వచ్చే అవకాశం ఉందని తెలిపారు. జనరల్ మెడిసిన్ లో పీజీ సీట్లు పెంపు ద్వారా అన్ని సాధారణ జబ్బులకు మరింత మంది పేద ప్రజలకు చికిత్సకు అవకాశం వుందని తెలిపారు.

# హెల్త్ కేర్ సర్వీసెస్ డిప్లమా కోర్సుల దరఖాస్తు గడవు పొడిగింపు

మనగళం, కర్నూలు సిటీ : అల్లైడ్ అండ్ హెల్త్ కేర్ సర్వీసెస్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 27 వరకు గడువు పొడగించడం జరిగింది అని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ %ఽ% కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ నరసమ్మ ఒక ప్రకటన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అక్టోబర్ 10 వ తేదీ కౌన్సెలింగ్ ఉంటుందని తెలిపారు.

# 17న విజయవాడలో నిరుద్యోగుల రాష్ట్ర సదస్సు



మనగళం, కర్నూలు సిటీ : యువత సమస్యల పరిష్కారం కోరుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 17న విజయవాడలో చేపట్టనున్న నిరుద్యోగుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఈ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం సదస్సు పోస్టర్లను నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర అధ్యక్ష కార్యదర్శులు బి నాగరాజు, యం బిసన్న, నగర నాయకులు శ్రీకాంత్, సూర్య మధు, ప్రభాకర్, సురేంద్ర యాదవ్, మద్దిలేటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# శని, ఆదివారం కర్నూలు మార్కెట్ యార్డ్ కు సెలవు

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు మార్కెట్ యార్డ్ కు అధికారులు శని, ఆదివారం ( ఈనెల 13,14 తేదీ) సెలవు ప్రకటించారు. కర్నూలు మార్కెట్ యార్డ్ కు సెలవు ప్రకటించినందున జిల్లాలో ఉల్లి పండించిన రైతులు తమ దిగుబడులను తాడేపల్లి గూడెం మార్కెట్ యార్డ్ కు తరలించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ఒక ప్రకటనలో తెలిపారు. తాడేపల్లి గూడెం మార్కెట్ యార్డ్ లో కూడా రాష్ట ప్రభుత్వం ఉల్లికి రూ.1,200 మద్దతు ధర కల్పించిందన్నారు. పక్వానికి వచ్చిన ఉల్లి పంట ను మాత్రమే కోయాలని జేసీ రైతులకు సూచించారు. జూలై లో వేసిన పంటను అక్టోబర్ వరకు వేచి ఉండి కోరాలని సూచించారు. పొలంలో కనీసం వంద రోజులు ఉండాలని, కోసిన తర్వాత బాగా ఆరబెట్టుకుని, గ్రేడింగ్ చేసి మార్కెట్ కు తీసుకువస్తే పంటకు మంచి ధర వస్తుందన్నారు. ముందే కోయడం వల్ల ఉల్లి నాణ్యతగా ఉండదని, తద్వారా మార్కెట్లో సరైన ధర లభించదని జాయింట్ కలెక్టర్ రైతులకు సూచించారు.

# డయాలసిస్ రోగులకు మెరుగైన వైద్య సేవలు

మనగళం, కర్నూలు సిటీ : ప్రభుత సర్వజన వైద్య శాలలో డయాలసిస్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందజేస్తున్నామని ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ అండ్ సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు తెలిపారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నెఫ్రాలజీ విభాగంలో రెండు అధునాతన డయాలసిస్ మిషిన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యంత్రాలను ఏర్పాటు చేయడం ద్వారా మూత్రపిండాల వ్యాధులతో బాధపడుతున్న పేషెంట్లకు ఇంకా మెరుగైన, సమర్ధవంతమైన వైద్య సేవలు అందించడానికి అవకాశం కలుగుతుందన్నారు. రోజురోజుకూ డయాలసిస్ అవసరమయ్యే రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కొత్తగా రెండు అధునాతన మిషిన్లను ఏర్పాటు చేశామన్నారు. పేషెంట్లకు తక్షణ, నాణ్యమైన వైద్య సేవలు అందించగలుగుతున్నాం



అని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఇన్చార్జి సీఎస్ఆర్ఎంఓ, డా.వెంకటరమణ, నెఫ్రాలజీ విభాగపు వైద్యులు, డాక్టర్ జిక్కి, డా. అనంత్, డా. వెంకటప్పకిర్ రెడ్డి, డా.శ్రీధర్ శర్మ, నర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లిని ఇతర జిల్లాలకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలి


**– ఆరబెట్టిన ఉల్లిని మాత్రమే మార్కెట్ యార్డ్ కు తేవాలి – జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

మనగళం, కర్నూలు సిటీ : రైతుల నుండి కొనుగోలు చేసిన ఉల్లిని రైతు బజార్లు, ఇతర జిల్లాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కర్నూలు మార్కెట్ యార్డు లో రైతులు తెచ్చిన ఉల్లి ఉత్పత్తులను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జేసీ నవ్యతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. రైతులతో మాట్లాడి ఉల్లి దిగుబడుల వివరాలు తెలుసుకున్నారు. ఎన్ని రోజులు అరబెట్టారని కలెక్టర్ రైతులను ఆరా తీశారు. డ్యామేజీ అయిన ఉల్లిని పరిశీలిస్తూ, ఆరబెట్టకుండా మార్కెట్ యార్డ్ కు తీసుకువస్తే డ్యామేజీ అవుతుందని చెప్పారు. అలా కాకుండా బాగా ఆరబెట్టిన పంటను మార్కెట్ యార్డ్ లోకి తీసుకొని వస్తే మంచి రేటుకు విక్రయించడానికి అవకాశం ఉంటుందని రైతులకు వివరించారు. మార్కెట్ యార్డ్ లోకి ఉల్లి పంట తీసుకొని వచ్చే ప్రతి రైతు ఉల్లిని బాగా ఆరబెట్టి తీసుకొని రావాలని కలెక్టర్ రైతులకు సూచించారు. అనంతరం అధికారులు, ట్రేడర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లి నాణ్యతను పరిశీలించి.....ఏ, బీ గ్రేడ్లుగా విభజించాలని సూచించారు. నాణ్యత బాగా ఉన్న ఉల్లిని ఇతర జిల్లాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా మార్కెటింగ్ ఏడీ నిర్దేశించిన ఇండెంట్ ప్రకారం రైతు బజార్లకు ఉల్లిని తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్క్ ఫెడ్ డీఎం ను ఆదేశించారు. ఎప్పటికప్పుడు మార్కెట్ యార్డ్ లో ఉన్న ఉల్లిని తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫీల్డ్ లెవెల్ లో విజిట్ చేసి నార్మ్స్ ప్రకారం ఉల్లి పంట ను 110 రోజులు పండించిన తర్వాత తీసుకొని వస్తున్నారా? లేదా అని వెరిఫై చేసి సర్టిఫై చేసి పంపాలని కలెక్టర్ జిల్లా ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. ట్రేడర్లు తక్కువగా కొనుగోలు చేస్తున్నారని, నాణ్యత బాగా ఉన్న ఉల్లిని ఎక్కువ ప్రమాణంలో ట్రేడర్లు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మార్క్ ఫెడ్ బీఎం రాజు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడీ నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# మందు బాబులకు నిలయంగా మారిన పార్కు



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగరంలోని పాతబస్తీ నందుగల జామియామసీద్ (వాసవీ కాలేజ్ ఎదుట) సమీపాన ఉన్న పార్కు మందు బాబులకు నిలయంగా మారిందని సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎం డి షరీఫ్ డి అబ్దుల్ దేశాయ్, సీనియర్ నాయకులు పార్వతయ్య, నగర కమిటీ సభ్యులు ఎస్ డీ ఖాజా పాషా విమర్శించారు. ఇక్కడ వాసవి కళాశాల అలాగే ముస్లింలు ప్రార్థించే మర్కజ్ పెద్ద మసీదు ముందర ఈ పార్కులో మందుబాబులు వస్తున్నారంటే మునిసిపల్ అధికారులు ఏం చేస్తున్నట్టు అని వారు ప్రశ్నించారు. నగరపాలక సంస్థ అధికారులు,పాలకమండలి ప్రజా ప్రతినిధులకు ఏం మాత్రం చిత్తశుద్ధి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత బస్తీ నందు ఉన్న ఏకైక పార్కు లో ఎక్కడ చూసినా మద్యం సీసాలు, వాటర్ పాకెట్లు, గ్లాసులు దర్శనమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నగర ప్రజల నుండి ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తున్న పాలకమండలికి నగర కమిషనర్ కు తమ సమస్యలు ఏ మాత్రం పట్టడడం లేదన్నారు. వ్యాయామం కోసం లక్షల రూపాయలు ఖర్చుపెట్టి తెచ్చిన పరకరాలు ప్రజలకు ఉపయోగకరంగా లేకుండా పోయాయని, ప్రజాధనాన్ని మట్టి పాలు చేశారని ఆరోపించారు. తక్షణమే నగరపాలక సంస్థ కమిషనర్ ఈ పార్కులో పర్యటించి అక్కడి అపరిశుభ్రత వాతావరణాన్ని పరిశీలించాలని డిమాండ్ చేశారు. విరిగిపడిన వ్యాయామానికి





సంబంధించిన పరికరాలను చూడాలని, పార్కును ఆధునికరించి ప్రజలకు ఉపయోగంలోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.

# ప్రతి వీధి పరిశుభ్రంగా ఉంచాలి

**– నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలోని ప్రతి వీధి పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక కార్యాలయంలో పారిశుద్ధ్య తనిఖీదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఎక్కడా చెత్త కుప్పలు పేరుకుపోకుండా గార్బేజ్ పాయింట్లను పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. 16 శానిటేషన్ డివిజన్లలోని 417 మైక్రో పాకెట్ల పరిధిలో పారిశుద్ధ్య కార్మికులు, శానిటేషన్ సెక్రటరీ వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. గృహాల నుండి చెత్తను సరైన సమయానికి సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# నిస్వార్థ..సేవకుడు

”...తాను...చదువుకోలేదు, ఓ విధంగా చెప్పాలంటే..పాఠశాల మొఖమైనా ఎరుగని నేపథ్యం..తనది. అయితేనేం..కర్నూలు గల్లీ నుంచి డ్రైవర్ల ప్రతిష్ట,ప్రాధాన్యాలను..ఢిల్లీ దాకా..తీసుకువెళ్లగలిగాడు...“

”...తాను స్వతహాగా ప్రైవేట్ వెహికల్ డ్రైవర్. తన కష్టార్జితాన్ని సగం కుటుంబానికి, మరో సగ భాగం డ్రైవర్ల సంఘ సంక్షేమానికి..ఆయన ఖర్చు చేస్తుంటారు. ఈ జన్మకు నన్నొదిలేయండి, ఈ జన్మ డ్రైవర్ల శ్రేయస్సు కోసమే. మరో జన్మలో ఓ మంచి కొడుకుగా, ఓ మంచి భర్తగా, ఓ మంచి నాన్నగా..ఉంటా..నని తన కుటుంబ సభ్యులకు వివరించి చెప్పి, మరీ తాను..డ్రైవర్ల సంక్షేమానికి..శ్రమిస్తున్న..ఘన చరితుడాయన...“

”...రూపాయి..చాలు..పదులొద్దు...వందలొద్దనే..వినూత్న కార్యక్రమ..నిర్మాత : అవును..తన ఆలోచన నుంచి పుట్టింది..ఆ వినూత్న కార్యక్రమం. అనారోగ్యాల బారిన పడి, ఉపాధి లేక, మంచానపడిన ఎందరెందరో డ్రైవర్లను దగ్గర్నుంచి చూసిన ఆయన..ఓ..విశేష ప్రయోజనకర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రూపాయి చాలు..పదులొద్దు, వందలొద్దంటూ..సామాజిక మాధ్యమాల్లో ఆయన పోస్టులు చేయడం ప్రారంభించాడు. ఆ కార్యక్రమం నేటికీ అప్రతిహతంగా కొనసాగుతూ..ఎందరెందరో బాధితులైన డ్రైవర్లను, వారి కుటుంబాలను పెద్ద ఎత్తున ఆదుకుంటోండడం..హర్షణీయం...“

”...మీరు మాకు సాయం..మేము మీకు చేయూత..అంటూ తాను మరో సరికొత్త కార్యక్రమానికి రూపకల్పన చేశాడు. అంటే ప్రైవేటు వాహనాల డ్రైవర్లు ఇతర జిల్లాల్లో,రాష్ట్రాల్లో సమస్యల్లో పడినా, యాక్సిడెంట్లకు గురయినా..వెంటనే వారికి అవసర సాయం, తగిన చేయూత అందేలా చూడడమే ధ్యేయంగా దేశ వ్యాప్తంగా ఉన్న డ్రైవర్లను ఆయన ఏకం చేశాడు. హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేసి, డ్రైవర్ల శ్రేయస్సుకు అహరహం శ్రమిస్తోన్న..తాను..అభినందనీయుడే...అంటే...108కు ఫోన్ చేస్తే అంబులెన్సయినా సరైన సమయంలో వస్తుందో, లేదో తెలియదు గానీ, డ్రైవర్ల హెల్ప్ లైన్ కు ఫోన్ చేస్తే మాత్రం కేవలం 10 నిమిషాల వ్యవధిలో సాయం అందుతుందనే నమ్మకాన్ని..ఆయన తన పటిష్టమైన కార్యాచరణ ద్వారా కల్పించగలిగాడు...“

– సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ ఫౌండర్, సౌత్ ఇండియా ప్రెసిడెంట్..ఎస్.అన్వర్ భాష..జీవిత విజయ నేపథ్యమిది...

(యస్.బి.నందకిషోర్,సీనియర్ జర్నలిస్ట్
మొబైల్ నెంబర్ : 80087 88416)





(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : ”...తాను ఓ సాధారణ ఆటో డ్రైవర్, ఆనక టిప్పర్,బస్సు,లారీ..ఇలా...బతుకు బండిని లాగేందుకు పలు ప్రైవేట్ ట్రావెల్స్ లో డ్రైవర్ గా పని చేశాడు. ఓ పర్యాయం తాను లారీ డ్రైవర్ గా గుల్బర్గా కు వెళ్లినప్పుడు తాను నడుపుతున్న వాహనం పాడైంది. ఓ వైపు తాగ నీరు లేదు, తిన తిండి లేదు, మరోవైపు ఆ వాహన యజమాని నుంచి చేయూత అందనే లేదు. ఇలాంటి దుస్థితిలో..పాపం..18 రోజుల పాటు ఊరు కాని ఊరు, తన రాష్ట్రం కాని రాష్ట్రంలో అష్ట,కష్టాలు పడ్డాడు. సాయం చేసే ఆపన్న హస్తమన్నది అంది రాక..చెప్పరాని వెతలెన్నో స్వయంగా చవి చూశాడు.
అంతే..అప్పుడే..తాననుకున్నాడు, తాననుభవించిన అవస్థలు మరే డ్రైవర్ కు స్వానుభవంలోకి రాకూడదని, రాకుండా చేసేందుకు తానేం చేయాలని యోచించాడు. సుధీర్ఘ మేధోమథనం అనంతరం...తనకో వినూత్న,విశేష ప్రయోజనకర యోచన తట్టింది. ఫలితమే...సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్...ఆవిర్భవించింది. కర్నూలు నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ కు చెందిన ఎస్.అన్వర్ భాష, తానో మధ్య తరగతి కుటుంబీకుడు. పొట్ట కూటికి డ్రైవర్ గా మారిన, డ్రైవర్ గా 30 ఏళ్ల సుధీర్ఘ అనుభవమున్న ఆయన ఈ అసోసియేషన్ కు ఫౌండర్,సౌత్ ఇండియా ప్రెసిడెంట్ గా కొనసాగుతున్నాడు.

అసోసియేషన్...పనితీరు...అమోఘం : ఈ అసోసియేషన్ 2014 లో ఆరంభమైంది. మొదట 36 మంది డ్రైవర్లతో ప్రారంభమైన అసోసియేషన్ లో ప్రస్తుతం 1800ల మంది డ్రైవర్లు సభ్యులుగా ఉన్నారు. ప్రైవేట్ డ్రైవర్లంటే చులకన భావంతో చూసే సమాజంలో, రాజకీయ పార్టీలు డ్రైవర్ల సంఘాలను తమ పార్టీ అనుబంధ సంస్థలుగా వాడుకుని, వదిలేసే..తరుణంలో..రాజకీయ పార్టీలకు అతీతంగా, అంటే ఎలాంటి సంబంధం లేకుండా, కేవలం డ్రైవర్ల సంక్షేమమే లక్ష్యంగా ఈ అసోసియేషన్ ఆవిర్భవించింది. ఈ అసోసియేషన్ ప్రైవేట్ వాహన డ్రైవర్లను కుల,మతాలకు అతీతంగా సమైక్యం చేస్తుంది. డ్రైవర్ జోడో యాత్ర పేరుతో మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో పర్యటించి డ్రైవర్ల సమస్యలొస్తే సంఘ సభ్యులే తలో చేయి వేసి, బాధితులైన డ్రైవర్లకు చేయూతనందిస్తుంది. భారత దేశంలో..అంటే కాశ్మీర్ టు కన్యాకుమారి దాకా వాహనాలు పాడయినా,

**...ప్రైవేట్ డ్రైవర్ల..సంక్షేమమే.. లక్ష్యం, వారి శ్రేయస్సే.. ధ్యేయం...**

యాక్సిడెంట్లు జరిగినా, డ్రైవర్లకు దెబ్బలు తగిలినా..ఎలాంటి సమస్యలు వచ్చినా...తామున్నామంటూ...ఈ అసోసియేషన్ సభ్యులు చక,చకా పావులు కదిపి, బాధితులకు చేయూతనందించేందుకు సదా సంసిద్ధులై ఉంటున్నారు. కర్నూలు ఆల్ ఆంధ్ర, ఆలిండియా హెల్ప్ లైన్ ద్వారా ఇతర ప్రాంతాల్లో వాహనాలు పాడయినా, ప్రమాదాలు సంభవించినా ఈ హెల్ప్ లైన్ కు సదరు డ్రైవర్లు సమాచారమందిస్తే..ఆలిండియా స్థాయిలో ఉన్న తమ సంఘ సభ్యులకు వెనువెంటనే సమాచారమందజేసి, సత్వర సాయం బాధిత డ్రైవర్లకు అందించే దిశగా గణనీయమైన సేవలను ఈ అసోసియేషన్ సేఫ్టీ ఆలిండియా హెల్ప్ లైన్ ద్వారా అందిస్తుండడం గమనార్హం. అంతే కాదు..ప్రైవేటు వాహనాల డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని పి.ఎం.ఓ.,హోం మంత్రి అమిత్ షాల వరకు ఈ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రాలను అందజేయడం విశేషం. అంతే కాకుండా, రక్తదాన శిబిరాలు, అన్నదాన వితరణ,ఉచిత మెడికల్ క్యాంపులు లాంటి సామాజిక సేవా కార్యక్రమాలను ఈ అసోసియేషన్ సభ్యులు ప్రతి నిత్యం నిర్వహిస్తున్నారు.

భవిష్యత్..కార్యాచరణ : ప్రైవేటు వాహన డ్రైవర్ల శ్రయేస్సుకు అహరహం శ్రమిస్తోన్న అన్వర్ భాష..సెప్టెంబర్ 30న ముంబయికి వెళ్లనున్నారు. తమ అసోసియేషన్ ను ట్రేడ్ యూనియన్ గా మార్చేందుకు తాను అక్కడికి వెళ్లనున్నారు. అక్టోబర్ లో ఛత్తీస్ ఘడ్ లోని రాయపూన్ లో డ్రైవర్లు చేపట్టనున్న ధర్నాలో పాల్గొని, తన గళం వినిపించేందుకు ఆయన సమాయత్తమవుతున్నారు. ప్రైవేట్ వాహన డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి మరో 6 నెలల్లో స్టీరింగ్ ఛోడో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ 6 నెలల కాలంలో అధికారులు,ప్రజాప్రతినిధులందరికీ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వినతిప్రతాలను అందజేయనున్నారు. స్పందన కరువైతే... దేశ వ్యాప్తంగా ఆటో, టిప్పర్, లారీ, బస్సు, కారు, జీపు, జెసిబి.. ఇలా దేశ వ్యాప్తంగా డ్రైవర్లందరూ స్టీరింగ్ ఛోడో లో భాగస్వాములు అయ్యేలా అన్వర్ భాష... శ్రమిస్తున్నారు.

డిమాండ్లివే...తన జీవితాశయమూ..అదే :

01. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు,సమాజంలో పలువురికి గొప్ప సేవలందిస్తున్న డ్రైవర్లకంటూ ఓ రోజు..అంటే అధికారికంగా డ్రైవర్స్ డేను, క్యాలెండర్ రూపేణా వచ్చే విధంగా ప్రకటించాలి,

02. డ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి, వనరులను ప్రభుత్వమే కల్పించాలి,

03. ప్రమాదవశాత్తూ డ్రైవర్ యాక్సిడెంట్లో చనిపోతే, బాధిత కుటుంబానికి తక్షణమే రూ.20 లక్షల ఆర్థిక సాయం చేసి,కుటుంబంలో చదువుకున్నవారికి ప్రభుత్వోద్యోగం కల్పించాలి,

04. నగరానికి దగ్గరలో డ్రైవర్స్ కాలనీ ఏర్పాటు చేయాలి, ప్రతి డ్రైవర్ కు ఇల్లు, లేదా ఇంటి స్థలం మంజూరు చేయాలి,

05. డ్రైవర్లకు రూ.20 లక్షల జీవిత బీమా ప్రభుత్వమే కల్పించాలి,

06. నగరాలు, పట్టణాలు, పుణ్య క్షేత్రాలకు వెళ్లినప్పుడు డ్రైవర్లు వాహనాల్లోనే నిద్రిస్తున్న కారణంగా సరైన ఆక్సీజన్ అందక గుండెపోటుతో మరణిస్తున్నారు. సరైన నిద్ర లేకపోవడం వల్ల యాక్సిడెంట్లకు గురవుతున్నారు, అందుకే డ్రైవర్లకు విశ్రాంతి భవనాలు ప్రభుత్వమే ఏర్పటు చేయాలి,



07. డ్రైవర్లను కొందరు అకారణంగా దూషించడం, చేయి చేసుకోవడం లాంటివి చేస్తుంటారు,ప్రాణాలను సైతం తీస్తున్న ఘటనలు జరుగుతుంటాయి, పోలీసులు డ్రైవర్లకు మాన,ప్రాణ రక్షణ కల్పించాలి,

08. 50 ఏళ్లు పూర్తయిన డ్రైవర్లకు రూ.10 వేల ఫించన్ సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలి,

09. ప్రభుత్వ డ్రైవర్లకు ఎలాగైతే పి.ఎఫ్.,ఇ.ఎస్.ఐ. సౌకర్యాలున్నయో అలాగే ప్రైవేటు డ్రైవర్లకు కూడా ప్రభుత్వమే సౌకర్యం కల్పించాలి,



10. డ్రైవర్ల కుటుంబాలకు ప్రత్యేక హెల్త్ కార్డులు మంజూరు చేసి, ప్రతి ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు అందజేయాలి,

11. డ్రైవర్లకు యాక్సిడెంట్లలో అంగ వైకల్యం ప్రాప్తిస్తే బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందజేసి,జీవనోపాధి కల్పించాలి,



12. లేబర్ యాక్ట్ ప్రకారం 8 గంటల పని విధానం అమలయ్యేలా చూడాలి,పని గంటలు దాటి పని చేస్తే ప్రభుత్వమే తగిన ప్రతిఫలం కల్పించాలి,

13. ప్రైవేటుగా ఓబర్,ఓలా,ర్యాపిడో సంస్థలెలా నడుస్తున్నాయో అలాగే ప్రభుత్వం తరపున డ్రైవర్ యాప్ ను అందుబాటులో తీసుకువచ్చి,ఉపాధి పొందేలా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి,

14. డ్రైవర్ల సంఘానికి ప్రతి జిల్లాలో కార్యాలయ ఏర్పాటుకు

5









మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

వీడియో గేమ్స్ టెక్నాలజీ
యువతకు వరమా..?

ఒక ఎలక్ట్రానిక్ దృశ్యశ్రవణ ఉపకరణ ఇన్‌పుట్ కంట్రోలర్‌ల ద్వారా వినియోగదారులు ఆడుకునే ఆసక్తికర అత్యాధునిక క్రీడను "వీడియో గేమ్" లేదా "వీడియో గేమింగ్" అని పిలుస్తున్నాం. ఒక టీవీ సెట్, కంప్యూటర్ మానిటర్, హ్యాండ్‌హెల్డ్ పరికర డిస్ప్లే, టచ్ స్క్రీన్ ఉపకరణాలు లాంటి వేదికలే క్రీడా మైదానాలుగా డిజిటల్ మానవుడు ఆడుతున్న ఆధునిక ఆటను వీడియో గేమ్‌గా నేటి యువత అబ్బురపడుతూ ఆడుతున్నది. వినోదం, విరామం, కొత్త విషయాలు నేర్చుకోవడం, నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడం, సామాజిక అనుభవం, పోటీల కోసం యాక్షన్, అడ్వెంచర్, రోల్-ప్లేయింగ్ గేమ్‌ల వంటి వీడియో గేమ్స్ ఆడడం జరుగుతున్నది. వీడియో గేమ్ ఆడే వ్యక్తిని 'గేమర్' అని అంటాం. 1940ల్లో వీడియో గేమ్ ఆవిష్కరణలకు పునాదులు పడుతూ 1970ల్లో వాణిజ్యపరంగా అందుబాటులో రావడం, 1980లో వీడియో గేమ్స్ సామాన్యులకు సహితం అందుబాటులోకి రావడంతో నేటి పౌర సమాజంతో విడదీయరాని సంబంధాలను సుస్థిరం చేసుకున్నది ఈ మోడ్రన్ డిజిటల్ క్రీడ. చిన్నారుల నుంచి సీనియర్ సిటిజన్ల వరకు అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్న అసంఖ్యాక వీడియో గేమింగ్ ప్రక్రియలు మారుమూల ప్రాంతాలకు సహితం విస్తరించడం జరిగింది. మైన్‌క్రాఫ్ట్, సూపర్ మారియో బ్రోస్, టెట్రిస్, ఫోర్ట్‌నైట్, ది లెజెండ్ ఆఫ్ జెల్డా లాంటి పలు ప్రఖ్యాత వీడియో గేమ్స్ నేడు మార్కెట్‌ను ముంచేస్తున్నాయి. వీడియో గేమ్స్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, వీటి ప్రభావాలను వివరించడం, ఆవిష్కర్తలను గుర్తు చేసుకోవడం, వినోదంతో పాటు విశ్రాంతి/విరామాలకు దోహదపడడం, ఇతరులతో ఆన్‌లైన్‌లో కనెక్ట్ కావడం, టీమ్‌వర్క్‌ను పెంపొందించడం, అభిప్రాయాలను వ్యక్తం చేయడం లాంటి అంశాలను సవివరంగా చర్చించడానికి ప్రతి ఏట 12 సెప్టెంబర్ రోజున ప్రపంచ దేశాలు "జాతీయ వీడియో గేమ్స్ దినం" పాటించుట జరుగుతున్నది. మన ముని వేళ్లతో అద్భుత ఆనందాల మైదానంలో విహరింపజేస్తున్న వీడియో గేమింగ్ రోజురోజుకు కటింగ్-ఎడ్జ్ టెక్నాలజీతో కొత్తపుంతలు తొక్కుతున్నది. వీడియో గేమింగ్ డిజిటల్ క్రీడలతో పలు ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొన్ని సందర్భాల్లో నష్టాలను కూడా నమోదు చేస్తున్నాయి. వీడియో గేమింగ్ వల్ల పలు వరాల లాంటి ప్రయోజనాలు కలుగుతున్నప్పటికీ హద్దులు మీరి మునిగితే పలు అనర్థాలు లేదా శాపాలను కూడా మూటకట్టుకోవలసి ఉంటుంది. వీడియో గేమ్స్ వల్ల వేగంగా స్పందించడం, కమ్యూనికేషన్-ఇంటర్‌పర్సనల్ స్కిల్స్ పెరగడం, చిన్న చిన్న విషయాలకు సహితం స్పందించడం, నాయకత్వ లక్షణాలు/జ్ఞాపకశక్తి పెరగడం, శ్రేయస్సుకు దోహదపడడం, సామాజిక బంధాలు బలపడడం, కొత్త భాషలు నేర్చుకోవడం, క్రిటికల్ థింకింగ్/ప్రాబ్లమ్ సాల్వింగ్ నైపుణ్యాలు పెరగడం, ఏకాగ్రత పెరగడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి. రోజుకు గంటల కొద్ది వీడియో గేమ్స్ ఆడిన వారిలో శారీరక హాని, సామాజిక ఒంటరితనం, శారీరక అనారోగ్యం, మానసిక సమస్యలు, ప్రవర్తనలో మార్పులు, ఆందోళన-అనవసర ఆవేశం పెరగడం, కంటి జబ్బులు, హద్దుమీరితే దురవాటుగా మారి పిల్లలు-యువత ఉజ్వల భవిష్యత్తుకు అడ్డుపడుతుంది. డిజిటల్-ఏఐ టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న వేళ వీడియో గేమ్స్‌ను పరిమిత సమయం ఆడితే ఆనందంతో పాటు మానసిక ఉపశమనం కలుగుతాయి. రోజుకు 30 నిమిషాల కన్న ఎక్కువ సమయం ఆడడం మంచిది కాదు. పిల్లలు, యువత వీడియో గేమింగ్ టెక్నాలజీకి వ్యసనపరులు కాకుండా తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలి, ఏ గేమ్ ఆడుతున్నారు, ఎంత సేపు ఆడుతున్నారు అనే విషయాలను నిత్యం తెలుసుకుంటూ ఉండాలి. ఆధునిక టెక్నాలజీని మన ఆరోగ్యకర జీవనశైలిని బలపరిచే విధంగా వాడుతూ ఉండాలి. ప్రతి రోజు మైదాన క్రీడలకు లేదా వ్యాయామ క్రీడలకు, పాఠశాల హోమ్‌వర్క్ చేయడానికి ప్రాధాన్యం ఇవ్వడం కూడా మరిచి పోరాదు. ఏదైనా అతిగా వాడితే అనర్థమే అని తెలుసుకొని అన్ని రకాల ప్రక్రియలకు పరిమితసమయాలను కేటాయించుకుంటూ డిజిటల్-ఏఐ నరుడిగా ముందుకు సాగాలి. టెక్నాలజీని మానసిక-శారీరక ఆరోగ్యానికి అవసరం మేరకు వాడుకుంటూ స్మార్ట్ నరుడిగా రుజువు చేసుకోవాలి.

## నిస్వార్థ..సేవకుడు




తరువాయి భాగాము




ప్రభుత్వమే చర్యలు చేపట్టాలి,

15. డ్రైవర్లను కూడా ఆన్ లైన్ అప్లికేషన్లలో పొందుపరచే విధంగా ఓ జీఓ ను జారీ చేయాలి,

16. డ్రైవర్లకు ఆరోగ్య రీత్యా ఏవైనా సమస్యలు వస్తే అంటే డ్రైవింగ్ కు అనర్హులని తేలితే బతుకుతెరువు కోసం రూ.5 లక్షల వడ్డీ లేని రుణాన్ని ప్రభుత్వం మంజూరు చేయాలి,

17. డ్రైవర్లకు కనీస వేతనం రూ.25 వేలు ఇచ్చేలా సంబంధిత ప్రైవేటు సంస్థలు, యాజమాన్యాలకు ప్రభుత్వమే తెలియజేయాలి

18. ప్రమాదవశాత్తూ యాక్సిడెంట్లలో ఎవరైనా డ్రైవర్ చనిపోతే అతని పార్థివ దేహాన్ని వారి, వారి స్వస్థలాలకు చేర్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.



## చిన్న మల్కాపురం గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు

ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా డిప్యూటీ డైరెక్టర్, డాక్టర్. రాజశేఖర్ ఈవో పశు గణనాభివృద్ధి సంస్థ కర్నూల్ వారు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.మన గళండోన్ మండలంలోనిచిన్న మల్కాపురం గ్రామంలో ఈరోజు గురువారంప్రభుత్వ పశు వైద్య శాఖ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ నాగరాజు, డాక్టర్.ఎస్ గౌసియ బేగం కోచ్చెరువు పశువైద్యశాల, డాక్టర్. కే పద్మావతి దేవి యు .కొత్తపల్లి పశువైద్యశాల, %ూనాూ% లు మరియు గోపలమిత్ర లు హాజరై పశువులకు చికిత్సలు నిర్వహించారు.ఈ యొక్క శిబిరంలో, గొడ్డు మోతు పశువులు, ఎదకురాన్ని పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు నిర్వహించడం అయినది. శిబిరానికి మంచి స్పందన లభించింది . ఈ కార్యక్రమంలో 36 పశువులకు చికిత్స నిర్వహించడం అయినది.ఈ యొక్క కార్యక్రమంలో రైతులకు పాడి పరిశ్రమ మరియు గొర్రెల పెంపకం గురించి అవగాహన కల్పించడం అయినది.ఈ కార్యక్రమమునకు డాక్టర్. రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం పెయ్య దూడల పుట్టి కార్యక్రమం కృతిమ గర్భ ర్ధారణ గురించి వివరించారు. పెయ్య దూడల పోషణ గురించి, పుట్టిన దూడల గురించి పెద్దవిగా ఎదిగే వరకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు ప్రతి సంవత్సరంకు ఒక దూడ పుట్టే విధంగా చూసుకోండి రైతులకు లాభదాయకంగా ఉంటుంది దాని కార్యక్రమం పాల ఉత్పత్తులు మరియు దూడల సంఖ్య పెరుగుతుందని తెలిపారు.డాక్టర్. ఆర్. నాగరాజు మాట్లాడుతూ నేటి దూడలే రేపటి పాడి పశువులు అని పుట్టిన వెంటనే జున్నుపాలు దూడలకు త్రాపించాలని తెలిపారు. పాడి పశువులను మంచి పోషణ ఇవ్వాలని దీని ద్వారా పశువులు తొందరగా ఎదకు వచ్చి తొందరగా చూలు కట్టుతాయని తెలిపారు. 75% సబ్సిడీతో రైతులకు మేలైన



పశుగ్రాస విత్తనాలను సరఫరా చేస్తామని ఈ విషయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.పెయ్య దూడల ఉత్పతి పథకం కింద లింగ నిర్ధారణ వీర్యం 150 రూపాయలకే అందిచటం జరుగుతుంది. దీని వాళ్ళ 95% అడ దూడలు పుడతాయీ అని తెలిపారు,కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పండ్ల వ్యాపారిని బెదిరించిన వారిపై కేసు నమోదు రిమాండ్ కు తరలింపు

మన గళండోన్ పట్టణంలో పండ్ల వ్యాపారి గుత్తి సయ్యద్ నూర్ బాషా అను అతనిని బెదిరించి బలవంతంగా అడ్డుకొని జులుం కు పాల్పడ్డ ముగ్గురు వ్యక్తులపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై ఫిర్యాదు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్ పోలీస్ స్టేషన్లో నిందితులపై డోన్ పట్టణంలో క్రైమ్ నెంబర్ 316/2025 %ఖ/ూ. 126 (2) 351(2),308(2)తీ/ష 3(5)దీమీ% కేసు నమోదు చేశారు. పోలీసువారి హెచ్చరిక పట్టణంలో ఎవరైనా దౌర్జన్యాలకు పాల్పడిన వ్యాపారస్తులపై జులుం ప్రదర్శించిన ఇతర ప్రాంతాల నుంచి బ్రతుకుతెరువు కోసం వచ్చిన వారిని భయభ్రాంతులకు గురిచేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు ప్రజలు ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు మీడియా ద్వారా తెలిపారు.



## రాజోలి శ్రీనివాసులు కుటుంబానికి 5 లక్షలు ఆర్థిక సహాయం చేసిన జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్

మన గళం కోడుమూరు: : కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం కోడుమూరు మండలం కోడుమూరు పట్టణం గ్రామంలో మరణించిన క్రియాశీలక సభ్యుడు రాజోలి శ్రీనివాసులు కుటుంబానికి రూ.5 లక్షల భీమా చేక్ అందజేశారు కోడుమూరు మండలంలోని ప్యాలకుర్తి గ్రామం దగ్గర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జనసైనికుడు రాజోలి శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయల భీమా చెక్ ను జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఆకెపోగు రాంబాబు చెక్కును అందజేసినారు. జనసేన పార్టీ కోసం పనిచేసే ప్రతి క్రియాశీలక సభ్యుడికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అండగా భద్రత ఉండడానికి ఇది ఒక నిదర్శనం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని ఆకెపోగు రాంబాబు ఈ సందర్భంగా వెల్లడించారు ఈ కార్యక్రమంలో క్రియాశీలక వాలంటీర్ వినోద్ కృష్ణ పవన్ నగేష్ తదితరులు పాల్గొన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్.







మన గళం, : పత్తికొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్. పత్తికొండ నియోజకవర్గంలోని 21 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 13 లక్షల 62 వేల రూపాయలు మంజూరైంది. అందుకు సంబంధించిన చెక్కులనుపత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ కష్టకాలంలో కుటుంబానికి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటున్నారని అన్నారు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు కూటమి ప్రభుత్వానికి అలాగే ఎమ్మెల్యే శ్రీ.కే.ఈ. శ్యామ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహిస్తూ ప్రమోషన్ తో బదిలీపై వెళ్తున్న వైద్యులను సన్మానించిన పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్.





మన గళం, : పత్తికొండ ప్రభుత్వ వైద్యశాలలో గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ఆది నాగేష్ మరియు వెంకటేశ్వర్లు ప్రమోషన్ తో బదిలీపై వెళ్తున్న వైద్యులను ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ దుశ్శాలువ పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్తికొండ ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని బదిలీపై వెళ్తున్న డాక్టర్లను కొనియాడారు. గతంలో ఇక్కడ సరైన వైద్య సేవలు లేక ప్రజలు ఆదోని కర్నూల్ హాస్పిటల్ కి వెళ్లి వైద్యం చేయించుకునే వారని అన్నారు. కానీ గత టిడిపి ప్రభుత్వంలో ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు కొరత లేకుండా మరియు మందులు కొడత లేకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అందుకు తగ్గట్టుగా ఇక్కడ పనిచేసే డాక్టర్లు తమ వైద్య వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసే ప్రజలలో మంచి పేరు తెచ్చుకున్నారని వీరి సేవలను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వైద్యులను కోరారు. బదిలీపై వెళ్తున్న వైద్యుల స్థానంలో మరొకరిని నియమించి ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలియజేశారు.

## సీపీఐ సుదీర్ఘ పోరాట ఫలితంగా కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల

- రైలు నిలుపుదల పట్ల సీపీఐ నాయకుల హర్ష వ్యక్తం
- బేతంచర్ల మీదుగా వెళ్లే అన్ని ఎక్స్‌ప్రెస్ ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలి
- రైలు నిలుపుదలకు ప్రత్యేక చొరవ చూపిన ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి లకు కృతజ్ఞతలు
- ఉద్యమానికి మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీల, ఎస్టియు ఉపాధ్యాయ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఏఐటీయూసీ, ప్రజాసంఘాల నాయకులకు కృతజ్ఞతలు
- భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)





మన గళం, బేతంచెర్ల : పట్టణం మీదుగా వెళ్లే కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలును నిలుపుదల చేయటం పట్ల సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, ఎస్టియు జిల్లా కార్యదర్శి అజాం బేగ్, సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ ల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి బేతంచెర్ల రైల్వే స్టేషన్ నందు స్టేషన్ మాస్టర్, రైల్వే లోకో పైలట్లకు, శుభాకాంక్షలు తెలిపి సీపీఐ, ఎస్టియు, ప్రజా సంఘాల నాయకులు స్వీట్లు పంచుకుని హర్షం వ్యక్తం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు ముందు చూపుతో బేతంచర్ల పట్టణంలో రైల్వే స్టేషన్ ను ఏర్పాటు చేసి బేతంచర్ల మీదుగా వెళ్లే అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపారని అయితే కరోనా తరువాత ఏ ఒక్క ఎక్స్ ప్రెస్ రైలు ఆగకపోవడంతో బేతంచెర్ల ప్రజలు, ప్రయాణికులు, ఉద్యోగస్తులు, కార్మికులు, విద్యార్థులు, నిరుద్యోగులు, వృద్ధులు, వికలాంగులు, పూలు, పండ్లు, కూరగాయలు, టీ, సమోసా, అమ్ముకునేవారు తీవ్రమైన ఇబ్బందులకు గురయ్యారని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో సుదీర్ఘ పోరాటం నిర్వహించడం, స్థానిక పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, స్థానిక శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక చొరవ ద్వారా బేతంచర్ల పట్టణంలో కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలును నిలుపుదల చేశారని పోరాటానికి మద్దతుగా నిలిచిన అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఏఐటియుసి, ఎస్టియు ఉపాధ్యాయ సంఘం, విద్యార్థి, యువజన, కార్మిక, కర్షక, రైతు, ప్రజా సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ బేతంచెర్ల మీదుగా వెళ్లే అమరావతి, పెద్ద అమరావతి, ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ఆపేందుకు భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని అందుకు ప్రజలు ప్రయాణికులు స్థానిక ప్రజాప్రతినిధులు అందరూ తమ మద్దతు ప్రకటించి ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు తక్షణమే నంద్యాల పార్లమెంటు సభ్యులు, డోన్ శాసనసభ్యులు స్పందించి కరోనా కారణంగా బేతంచర్లలో రద్దు చేసిన ఎక్స్ ప్రెస్ రైళ్ళను అన్నింటిని తక్షణమే యధావిధిగా గతంలో మాదిరిగా నిలుపుదల చేసే విధంగా రైల్వే ఉన్నతాధికారులపై ఒత్తిడి తెచ్చి అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ళను ఆపాలని కోరారు, బేతంచర్ల రైల్వే స్టేషన్లో మౌలిక వసతులు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలి, రెండో ప్లాట్ ఫామ్ లో కుర్చీలు, షెడ్డు నిర్మాణం తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్ డి.దస్తగిరి పట్టణ కార్యదర్శి పి.నాగరాజు, ఎస్టియు మండల నాయకులు కృష్ణారెడ్డి, మల్లేశ్వరుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శులు ప్రదీప్, మధు, సిపిఐ నాయకులు కార్యకర్తలు రామతిమ్మయ్య, శ్రీకర్, మధు, బాలు, రవి, గోపి, టైలర్ బాలు, జొల్లు మధు, సతీష్, పరమేష్, విజయ్, ఉమామహేశ్వర్ రెడ్డి, ప్రసన్నకుమార్, మదన్, మనోహర్, గణేష్, మధు మనోజ్ తదితరులు పాల్గొన్నారు

## పొంగిపొర్లిన వక్కెరవాగు

– నిలిచిపోయిన రాకపోకలు – ఇబ్బందులు పడిన జనం





మనగళం, కల్లూరు : కర్నూలు వ్యాప్తంగా వర్షం దంచికొట్టింది. గురువారం తెల్లవారు జాము నుంచి భారీ వర్షం కురువడంతో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. ప్రత్యేకించి కల్లూరు మండల పరిధిలోని పర్ల... నాగలాపురం మధ్యలో ఉన్న వక్కెరవాగు పొంగిపొర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నాగలాపురం నుంచి పర్లకు వచ్చే విద్యార్థులు రాలేకపోయారు. పర్ల వక్కెరవాగు సమస్య ఏళ్లతరబడి నెలకొంది. చిన్న వర్షం వచ్చిన పర్ల గ్రామస్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఒక్కోసారి రోజంతా రాకపోకలు నిలిచిపోయిన సంఘటనలు లేకపోలేదు. వాస్తవానికి వక్కెరవాగు బ్రిడ్జి లోతట్టులో ఉంది. దీంతో చిన్నపాటి వర్షానికి నీరు పొంగిపొర్లుతుంది. సమస్యను ఆ గ్రామస్తులు పలుమార్లు అధికారులకు విన్నవించినా స్పందన లేదు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి బ్రిడి ఎత్తు పెంచాలని పర్ల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నాగలదిన్నె గ్రామం నందు జరిగే చేనేత ఎనిమిదవ జిల్లా మహాసభ ను జయప్రదం చేయండి



మన గళం కోడుమూరు: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం. కర్నూలు జిల్లా నాగలదిన్నె గ్రామం నందు జరిగే చేనేత ఎనిమిదవ జిల్లా మహాసభ ను జయప్రదం చేయండి అని పిలుపునిచ్చారు 14-9-25 తేదీన ఉదయము 9 గంటలకు చేనేత కార్మికులు నాగలదిన్నె గ్రామానికి చేరుకొని ఈ మహాసభను చేనేత కార్మికులు జయప్రదం చేయాలని ఈ సందర్భంగా మాసభలకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేస్తూ జిల్లా కార్యదర్శి అయిన కామార్తి రాజు చేనేత జిల్లా అధ్యక్షులు లక్ష్మన్న ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు హాజరవుతారని కర్నూలు జిల్లాలోని గ్రామాల నుంచి చేనేత కార్మికులు పాల్గొనాలని వారన్నారు చేనేత జిల్లా కమిటీ సభ్యులు. జి పి. వీరన్న బీ తాయప్ప. కే శంకర్. బి బాబు తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కిట్ల పంపిణీ



మనగళం, కోడుమూరు : ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కిట్లను బీజేపీ నేత వేల్పుల గోపాల్, కోడుమూరు అసెంబ్లీ రూరల్ మండల అధ్యక్షులు బెస్తఈరన్న లబ్ధిదారులకు అందజేశారు. బాలాజీనగర్ బీజేపీ కార్యాలయంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో వేల్పుల గోపాల్ మాట్లాడారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో భాగంగా నెలరోజుల పాటు నైపుణ్య శిక్షణ తీసుకున్న చెప్పుల తయారీ కార్మికులకు కిట్లను పంపిణీ చేశామన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంతో చేతివృత్తుల వారికి చేయూతనిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుంకన్న, సూర్యయాదవ్, చాకలి మధు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (11.09.2025) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైల క్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## ప్రపంచ అనిశ్చితిని భారత్ తట్టుకోగలదు:

మనగళం :భౌగోళిక రాజకీయ పరిణామాలు కొనసాగే అవకాశం ఉన్నందున భారత్ చేపడుతున్న సంస్కరణలు భవిష్యత్తులో ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేందుకు దన్నుగా ఉంటాయని ఆర్థిక సలహాదారు వి అనంత నాగేశ్వరన్ అన్నారు. ఇప్పటికే గ్లోబల్ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాం. వృద్ధి అనుకున్న దానికంటే మెరుగ్గా వచ్చినా ఆశ్చర్యపోవక్కరలేదన్నారు. బుధవారం ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఏఐఎంఏ) కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) సంస్కరణలు అమెరికా విధించిన అధిక టారిఫ్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సహాయపడతాయి. ముఖ్యంగా దేశ జీడీపీ వృద్ధికి 0.2 శాతం నుంచి 0.3 శాతం సహకారం లభిస్తుంది.

# ఏంటీ అరాచకాలు ?

- రైతులకు అండగా... అన్నదాత పోరు చేపట్టాం
- కష్టజీవుల పక్షాన నిరసనలు తెలిపే హక్కు ప్రతిపక్షానికి లేదా?
- పోలీసులతో నిర్భంధాలు... అడ్డంకులా... మీ ఉద్దేశం ఏంటి?
- సూపర్ సిక్స్... సూపర్ ఫ్లాప్... అయినా డప్పుకొట్టుకోవడమేంటి?
- కూటమి సర్కార్ పై ధ్వజమెత్తిన వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని



మనగళం, కల్లూరు : కూటమి సర్కార్ తీరు ఏ మాత్రం బాగలేదని, అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తోందని వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి విమర్శించారు. రైతులకు అండగా నిరసన చేపట్టే హక్కు కూడా ప్రతిపక్షానికి లేదా... పోలీసులతో నిర్భంధాలు... అడ్డంకులకు... పాల్పడడం ఏంటని ప్రశ్నించారు. రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ, గొంతు నొక్కుతున్నారని, ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సూపర్ సిక్స్... సూపర్ హిట్ కాదు... సూపర్ ఫ్లాప్ అయ్యిందని.... అయినా డప్పుకొట్టుకోవడమేటని ఎద్దేవా చేశారు. కాటసాని తన కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేరకరుల సమావేశంలో కూటమి సర్కార్ తీరుపై మండిపడ్డారు. రాష్ట్ర అప్పుల్లో సీఎం చంద్రబాబు ఒక రికార్డ్ అని, 15 నెలల్లోనే దాదాపు రూ.2 లక్షల కోట్ల అప్పు చేశారని ఆరోపించారు. ఏ ఒక్క పథకం సక్రమంగా అమలు లేకపోయినా అప్పులు మాత్రం పెరిగిపోతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో యథేచ్ఛ దోపిడీ, అవినీతి పెరిగిపోయిందని ఆరోపించారు. అయితే చంద్రబాబుతోపాటు ఆయన అనుయాయుల సంపద పెరుగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో తీవ్ర యూరియా కొరత నెలకొందని, అయినా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోడం లేదన్నారు. రైతులు రోడ్డెక్కే పరిస్థితి నెలకొందని, అయితే కూటమి సర్కార్ పెద్దలు మాత్రం విజయోత్సవ సభలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. తమ వైసీపీ పాలనలో 5 ఏళ్లలో ఎక్కడైనా, ఎప్పుడైనా రైతులు ఇలా ఎరువుల కోసం అగచాట్లు పడ్డారా? రోడ్డెక్కారా? ... అని ప్రశ్నించారు. వ్యవసాయం దండగ అన్నట్లుగానే చంద్రబాబు తన తీరును ప్రదర్శిస్తున్నారని, దీంతో రైతులు రోడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవలే సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ..ఈ ఖరీఫ్‌లో 6.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియ సరఫరా చేశామని, గత ఏడాదితో పోలిస్తే 97 వేల టన్నులు ఎక్కువ సరఫరా చేశామని చెప్పారు. మరి చంద్రబాబు చెబుతున్నట్లుగా ఎరువులు అంది ఉంటే, రైతులు రోడ్కెక్కే పరిస్థితి ఎందుకు వచ్చిందో చెప్పాలని కాటసాని నిలదీశారు. రాష్ట్రానికి వస్తున్న యూరియాను టీడీపీ నాయకులు దారి మళ్లించి ఎక్కువ ధరకు అమ్ముతున్నారని ఆరోపించారు. మరోవైపు ప్రైవేటు వ్యాపారులకు ఎక్కువగా ఇచ్చేశారు. వారు కొరత సృష్టించి బస్తాకు రూ.200 వరకు ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. ఇలా బ్లాక్‌మార్కెట్‌లో ఎరువులు అమ్ముతూ దాదాపు రూ.250 కోట్ల వరకు స్కామ్ చేస్తున్నారని ఆరోపించారు. రైతులు పండించిన దిగుబడులకు గిట్టుబాటు ధర కల్పించడంలోనూ కూటమి సర్కార్ విఫలమైందన్నారు. వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జ, రాగులు, అరటి, చీని, కోకో, పొగాకు, మామిడి.... ఏ పంటలకూ కూడా గిట్టుబాటు ధరలు లేవు. గత ఏడాది లేవు... ఇప్పుడూ అదే పరిస్థితి. ఇంకా ఉల్లి, టమోటా, చీని కాయల పరిస్థితి కూడా అదే. మిర్చి విషయంలోనూ అంతే. పొగాకు విషయంలోనూ అంతే. మామిడి విషయంలోనూ అంతే. చివరకు ఉల్లి విషయంలోనూ అంతే. అంతా తూతూ మంత్రమే. రైతులను పట్టించుకునే నాథుడు కరువయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక విద్యారంగాన్ని కూటమి సర్కార్ భ్రష్టు పట్టించిందని, అంతా ప్రైవేట్ పరం చేసేందుకు కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కాలేజీల పనులు. ఒక్కో దానికి రూ.500 కోట్లు ఖర్చు చేశాం. ప్రతి కాలేజీని 50 ఎకరాల్లో చేపట్టాం. అన్ని హంగులతో వాటి నిర్మాణం చేపట్టాం. అంత అంకితభావంతో పని చేశాం కాబట్టే.. 2023%-%24లో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో మెడికల్ కాలేజీలు ప్రారంభించాం. ఇప్పుడేమో మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసేందుకు వైసీపీ సర్కార్ ప్రణాళికలు రూపొందిస్తుందని, యువత ఆగ్రహం చవిచూస్తారని కూటమి పెద్దలను హెచ్చరించారు. ఇప్పటిట్కనా కూటమి సర్కార్ పెద్దలు తమ తీరును మార్చుకుని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేని పక్షంలో ప్రజా వ్యతిరేకత చవిచూస్తారని మరోమారు కాటసాని హెచ్చరించారు. ర్యక్రమంలో వైఎస్‌ఆర్సీపీ నాయకులు,కార్పొరేటర్లు అనుబంధం విభాగాల వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పట్టణ ప్రణాళిక సమస్యలపై ఓపెన్ ఫోరం

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరంలో పౌరుల సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు శుక్రవారం "ఓపెన్ ఫోరం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి. విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎస్వీఐ ఉద్యోగుల కాలనీ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన ఎల్‌ఆర్‌ఎస్, నిర్మాణ అనుమతులు వంటి సేవలలో తలెత్తుతున్న ఇబ్బందులపై పౌరులు తమ సమస్యలను నేరుగా చెప్పవచ్చున్నారు. పౌరుల ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశిస్తామని కమిషనర్ తెలిపారు. నగర ప్రజల నుండి అందిన సూచనలు, ఫిర్యాదులు మున్సిపల్ పాలనలో పారదర్శకత పెంచడమే కాకుండా వేగవంతమైన సేవలందించేందుకు తోడ్పడతాయని ఆయన వివరించారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## ప్రతి పౌరుడు ఓటు హక్కు పొందాలి



- కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ పి. విశ్వనాథ్

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సూచించారు. గురువారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణలో భాగంగా ఫారం 6, 7, 8లను వినియోగించుకోవాలని, ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలా రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి, సలహాలు, సూచనలు, ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే త్వరితగతిన బూత్ ఏజెంట్ల జాబితాను సమర్పించాలని, ఆలస్యం చేయవద్దని సూచించారు. ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడం అందరి బాధ్యతగా కమిషనర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ ప్రదర్శనపై ఒక గ్రామంలో డెమో చేయండి



- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మనగళం, కర్నూలు సిటీ: కర్నూలు ట్రిపుల్ ఐటీ డీఎం విద్యా సంస్థ ఆధ్వర్యంలో రూపొందుతున్న డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని డెమో చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన క్యాంప్ కార్యాలయంలో ట్రిపుల్ ఐటీ డిఎం ఆధ్వర్యంలో రూపొందుతున్న డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ కు సంబంధించిన ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు ట్రిపుల్ ఐటి డీఎం ప్రొఫెసర్లు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ వ్యవస్థను రూపొందించడం పూర్తి అయిన నేపథ్యంలో ఒక గ్రామంలో డెమో ప్రదర్శన చేయాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తక్షణ వైద్య సదుపాయం అందించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందన్నారు. ఘటనా స్థలంలోనూ, ఆసుపత్రికి వెళ్తున్న సమయంలోను రోగుల పరిస్థితిని వైద్యులు ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేసి, వైద్య సేవలు అందించేందుకు ఈ వ్యవస్థ ఎంతగానో తోడ్పడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ వ్యవస్థ వైద్యులు, ఆసుపత్రుల మధ్య రియల్ టైం కమ్యూనికేషన్ నెట్వర్క్ ఏర్పరుస్తుందన్నారు. అత్యవసర హెచ్చరికలు, గ్రీన్ ఛానల్ సమయంలో అంబులెన్స్ కు రూట్ క్లియర్ చేసేందుకు కూడా ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వ్యవస్థను రూపొందిస్తున్న ట్రిపుల్ ఐటీ డీఎం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ కె కృష్ణ నాయక్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. రవికుమార్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు,రాయలసీమ యూనివర్సిటీ విద్యార్థి ఖాసిఫా అంజుమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలి

- ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టండి
- లోతట్టు ప్రాంతాలు, పాత బ్రిడ్జి లు పరిశీలించండి
- జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : జిల్లాలో అధికంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ఆదేశించారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై గురువారం సబ్ కలెక్టర్ ఆర్డీవోలు తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఇరిగేషన్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గూడూరు,మద్దికెర, చిప్పగిరి, హాలహర్వి, నందవరం, పెద్ద కడుబూరు మండలాల్లో వర్షం అధికంగా కురిసిందని, అధికారులు అప్రమత్తమై, ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా కలెక్టరేట్, డివిజన్,మండల హెడ్ క్వార్టర్ లలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసుకొని, పరిస్థితి నియంత్రణ లో ఉండేలా పర్యవేక్షించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులు బ్రిడ్జి లను తనిఖీ చేసి ఎక్కడైనా ఓవర్ ఫ్లో ఉంటే, వెంటనే సమాచారం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్, గాజులదిన్నె ప్రాజెక్టు కింద ఉన్న మండలాల ఇరిగేషన్ ఏఈ లు, విఆర్ఓ లు జాయింట్ టీమ్ గా ఏర్పడి స్ట్రక్చర్ లను తనిఖీ చేసి ఏమైనా మరమ్మతులు ఉంటే రిపోర్ట్ చేయాలన్నారు. వంకలు, వాగుల వద్ద, హంద్రీ నీవా కాలువలు ఉన్న మండలాల్లో నీటి ప్రవాహం అంశంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. నిన్నటి నుండి ఎక్కువ శాతం వర్షపాతం నమోదైన నేపథ్యంలో మంత్రాలయం, మద్దికెర, గూడూరు, నందవరం, చిప్పగిరి, మండలాల తహసీల్దార్ లతో చర్యలు తీసుకుంటున్నారనే వివరాలను కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీవో లను అడిగి తెలుసుకున్నారు. ఆదోని, కర్నూలు, పత్తికొండ డివిజన్ లలో తీసుకుంటున్న చర్యల గురించి సబ్ కలెక్టర్, ఆర్డీవోలు కలెక్టర్ కు వివరించారు. గూడూరు పెంచికలపాడు మధ్య ఉన్న వక్కెర వాగు ప్రవహిస్తున్నప్పటికీ ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్ వినకుండా అలాగే వెళ్ళడంతో బస్ మధ్యలో ఇరుకుపోయిందని తహసీల్దార్ తెలుపడంతో, సంబంధిత డ్రైవర్ మీద తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. ఖరీఫ్ లో పంట వేసి 100 రోజులు పూర్తయి, 15 రోజులు ఆరబెట్టిన ఉల్లి పంట మాత్రమే మార్కెట్ కి తీసుకొని రావాలనే విషయాన్ని రైతులకు చెప్పాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు. పంటను తొందరగా తీసివేయకుండా బాగా పంట చేతికి వచ్చిన తర్వాత ఆరబెట్టుకుని తీసుకుని వస్తే మంచి రేటు వస్తుందనే విషయాన్ని వారికి తెలియచేయాలని కలెక్టర్ సూచించిరు. ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లు ఈ అంశాన్ని పర్యవేక్షించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవోలు సందీప్ కుమార్, భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల గ్రామంలో ఇసుక అక్రమ రవాణా -ట్రాక్టర్ సీజ్

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలోని గోరంట్ల గ్రామంలో ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ ను గురువారం అధికారులు అదుపులో తీసుకొని సీజ్ చేశారు. గోరంట్ల గ్రామపంచాయతీ వారు వేసిన పైప్ లైన్ లను దగ్గర హంద్రీ నదిలో నుండి అక్రమంగా ఇసుక ను ట్రాక్టర్ డ్రైవర్లు, ఓనర్లు తరలించుట వలన పైపు లైన్లు పగిలిపోతూ ఉండినందున గోరంట్ల గ్రామ విఆర్ఓ హంద్రీ నదిలో నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకునే ఉద్దేశంతో గురువారం ఉదయం 10 గంటలకు నదిలోకి వెళ్తున్న సమయంలో ఇసుక ట్రాక్టర్ ఇసుకల్లోడు చేసుకుని గ్రామంలోకి వస్తున్నప్పుడు ట్రాక్టర్ నీ ఆపగా, ట్రాక్టర్ డ్రైవర్ అక్కడ నుండి పారిపోయినాడు. ట్రాక్టర్ డ్రైవర్ పేరు విచారించగా అతని పేరు బోయ సూరి గా నిర్ధారించారు అతడు గోరంట్ల గ్రామ నివాసి. ట్రాక్టర్ నంబర్ చూడగా %ూా 39 చీు% 8231, ట్రాలీ నంబర్ %ూా 53 జు=% 1677 గా ఉన్నది. గోరంట్ల గ్రామ వీఆర్వో వై. పాండురంగయ్య ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని కోడుమూరు పోలీస్ స్టేషన్ నందు అప్పగించారు. ఫిర్యాదు మేరకు కోడుమూరు ఎస్సై అయిన డి వై స్వామి గారు కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేయుచున్నారు.

# శ్రీశైలంలో బ్రమరి వనంలో ఈవో చేతుల పై 2000 బిల్వంమొక్కలు నాటే కార్యక్రమం





మనగళం శ్రీశైలం : పర్యావరణ పరిరక్షణకు మరియు క్షేత్రాన్ని మరింతగా సుందరీకరించేందుకు శ్రీశైలక్షేత్ర పరిధిలో పలుచోట్ల విస్తృతంగా మొక్కలు నాటడం జరుగుతోందని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు అన్నారు. క్షేత్రంలో మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు మొత్తం మొక్కలలో 30 శాతం దేవతా మొక్కలను నాటడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఈ రోజు (11.09.2025) బ్రామరీ పుష్పవనంలో బిల్వమొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటికే బ్రామరీ పుష్పవనంలో మహాబిల్వం మొక్కలు పెంచబడుతున్నాయన్నారు. ప్రస్తుతం 2000 బిల్వం మొక్కలను నాటడం జరుగుతోందన్నారు. ఈ 2000 బిల్వం మొక్కలను విరాళంగా అందజేసిన శ్రీ ఎన్. ఆదికేశవులురెడ్డి, చైర్మెన్, ఎన్.డి.ఆర్ గ్రూప్, నెల్లూరు వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ ఈ వర్షాకాలం ముగిసేలోగా కనీసం 5000 మొక్కలు నాటేవిధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇప్పటికే పలుచోట్ల సుమారు 3000 మొక్కలు నాటడం జరిగిందన్నారు. పలుచోట్ల దేవతా వృక్షాలు, నీడనిచ్చే మొక్కలు, ఉద్యానవనాలలో పూలచెట్లు, సుందరీకరణ మొక్కలు నాటేవిధంగా సమగ్ర విధానాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ముఖ్యంగా దేవతా వృక్షాలలో బిల్వం, కదంబం, రుద్రాక్ష, తెల్లమద్ది, ఉసిరి, రావి, మేడి, వేప మొదలైన వృక్షాలు నాటబడుతున్నాయన్నారు. అదేవిధంగా పలు పార్కింగ్ ప్రదేశాలు, ఆరుబయలు ప్రదేశాలు మొదలైనచోట్ల నీడనిచ్చే చెట్లు నాటబడుతున్నాయన్నారు. వలయరహదారికిరువైపులా కూడా మరిన్ని మొక్కలు నాటడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా నాటిన చెట్ల సంరక్షణపట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు. క్రమం తప్పకుండా మొక్కలకు నీళ్ళు పోస్తుండాలన్నరు. ఆరుబయలు ప్రదేశాలు, రహదారికిరువైపులా నాటబడుతున్న మొక్కలకు తప్పనిసరిగా ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. తరువాత ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న దాత శ్రీ ఆదికేశవులురెడ్డి మాట్లాడుతూ స్వామివారి నిత్యకైంకర్యానికి వినియోగించుకునేందుకు వీలుగా మొత్తం 2000 బిల్వం మొక్కలను దేవస్థానానికి విరాళంగా అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో ఉద్యానవన అధికారి ఎస్. లోకేష్, ఉద్యానవన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్రస్థానంలోనే అభిషేక్



మనగళం : అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజా టి20 ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు సత్తా చాటారు. టి20 బ్యాటర్ల జాబితాలో అభిషేక్ శర్మ తన అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. హైదరాబాద్‌కే చెందిన మరో బ్యాటర్ తిలక్ వర్మ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. అభిషేక్ శర్మ(829పాయింట్లు) టాప్‌లో కొనసాగుతుండగా.. తిలక్ వర్మ(804) ఆ తర్వాత స్థానంలో నిలిచాడు. సూర్యకుమార్ యాదవ్(739) 6వ స్థానంలో నిలిచాడు. దీంతో టాప్-10లో భారత్‌కు చెందిన ముగ్గురు బ్యాటర్లు చోటు దక్కించుకున్నారు. ఇంగ్లండ్‌కు చెందిన ఫిల్ సాల్ట్(791), బట్లర్(772)తో పాటు ఆస్ట్రేలియాకు హెడ్ 739పాయింట్లతో టాప్-5లో ఉన్నారు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఎడమ చేతివాటం పేసర్ అర్ష్‌దీప్ సింగ్ టాప్-10లోకి దూసుకొచ్చాడు. ఒక ర్యాంక్ మెరుగుపరచుకున్న ఈ పంజాబీ స్పీడ్‌స్టర్ పదో స్థానం నిలిచాడు. ఐసిసి తాజాగా ప్రకటించిన టి20 బౌలర్ల ర్యాంకిగ్స్‌లో అర్ష్‌దీప్‌తో కలిపి ముగ్గురు భారత క్రికెటర్లు ఉన్నారు. మిస్టరీ స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి నాలుగు, రవి బిష్ణోయ్ ఆరో స్థానంలో కొనసాగుతున్నారు.

# గెలిచే మ్యాచ్‌ను చేజేతులా కోల్పోయిన సింధు..

## తొలి రౌండ్‌లోనే ఇంటికి



మనగళం : భారత స్టార్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు హాంకాంగ్ ఓపెన్ టోర్నీలో తొలి రౌండ్‌లోనే ఇంటిదారిపట్టింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో సింధు 21-15, 16-21, 19-21 తేడాతో డెన్మార్క్‌కు చెందిన లైన్ క్రిస్టోఫర్సన్ చేతిలో పరాజయం పాలైంది. అలవోకగా గెలిచే మ్యాచ్‌ను సింధు చేజేతులా కోల్పోయింది. తొలి గేములో నెగ్గి మ్యాచ్‌ను బాగానే ఆరంభించింది. రెండో గేములో కూడా అదే జోరును కొనసాగించిన సింధు చాలా సేపు ఆధిక్యంలో నిలిచింది. కానీ, అనూహ్యంగా పట్టు కోల్పోయింది. ఆమె తప్పిదాలను సద్వినియోగం చేసుకున్న క్రిస్టోఫర్సన్ ఒక్కో పాయింట్ సాధిస్తూ 13-13తో స్కోరును సమం చేయడమే కాకుండా రెండో గేము గెలిచింది. మూడో గేములో సింధు తీవ్రంగా పోరాడింది. ఒక దశలో 18-16తో లీడ్‌లోకి వెళ్లినా మరోసారి అవకాశాన్ని చేజార్చుకుంది. పలు తప్పిదాలు చేయడంతో సింధు విజయం ముగింట బోల్తా పడాల్సి వచ్చింది. ఇటీవల వరల్డ్ చాంపియన్‌షిప్‌లో సింధు క్వార్టర్ ఫైనల్‌లో ఓడిపోయిన విషయం తెలిసిందే. పురుష సింగిల్స్ ప్లేయర్లు లక్ష్యసేన్, హెచ్‌ఎస్ ప్రణయ్ టోర్నీలో శుభారంభం చేశారు. తొలి రౌండ్‌లో ప్రణయ్ 21-17, 21-14 తేడాతో చైనా ప్లేయర్ లు గువాంగ్ జును చిత్తు చేశాడు. కేవలం 44 నిమిషాల్లోనే మ్యాచ్‌ను సొంతం చేసుకుని రెండో రౌండ్‌కు చేరుకున్నాడు. ఇక, లక్ష్యసేన్ తొలి రౌండ్ దాటడానికి శ్రమించాల్సి వచ్చింది. చైనీస్ తైపీకి చెందిన వాంగ్ ట్జు వెయ్‌పై 20-22, 21-16, 15-21 తేడాతో పోరాడి గెలిచాడు. యువ క్రీడాకారులు ఆయుశ్ శెట్టి, కిరణ్ జార్జ్ కూడా రెండో రౌండ్‌లో అడుగుపెట్టారు. తొలి రౌండ్‌లో ఆయుశ్ 15-21, 21-19, 21-13 తేడాతో చైనీస్ తైపీ షట్లర్ సు లి యాంగ్‌పై, జార్జ్ 21-16, 21-11 తేడాతో సింగపూర్ ఆటగాడు జియా హెంగ్ జాసన్‌పై విజయం సాధించారు.

# పాకిస్తాన్ తో మ్యాచ్...

## టికెట్లు కొనే నాథుడే లేడా!



మనగళం : ఆసియా కప్ 2025 టోర్నమెంట్ నేపథ్యంలో... టీమిండియా వర్సెస్ పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ ను వీక్షించేందుకు అభిమానులు పెద్దగా ఆసక్తి చూపించేలా కనిపించడం లేదు. ఈ రెండు జట్ల మధ్య జరిగే మ్యాచ్ అంటే... ఒక ఊపు ఉంటుంది. ఒక్క టికెట్ మిగలకుండా అన్ని హాట్ కేకుల్లాగా అమ్ముడు అవుతాయి. కానీ ఆసియా కప్ 2025 టోర్నమెంట్ నేపథ్యంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఈ రెండు జట్ల మధ్య సెప్టెంబర్ 14వ తేదీన మ్యాచ్ జరగనున్న సంగతి తెలిసిందే. కేవలం మూడు రోజుల సమయం మాత్రమే ఉంది. అయినప్పటికీ సగం టికెట్లు మాత్రమే విక్రయించబడ్డాయట. ఇంకా సగం టికెట్లు సేల్ కాలేదని నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఆ మూడు రోజుల్లో ఎన్ని మరికొన్ని సేల్ అయ్యే ఛాన్సులు ఉన్నాయి. అటు టీవీల్లో చూసే అభిమానులు కూడా... తగ్గే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు. దీనికి కారణం రోహిత్ శర్మ అలాగే విరాట్ కోహ్లీ జట్టులో ఉండకపోవడమే అని అంటున్నారు. జూనియర్ టీమ్ ఇండియా రంగంలోకి దిగుతున్న నేపథ్యంలో ఈ పరిస్థితి నెలపొందని చెబుతున్నారు. అయితే మరికొంతమంది మాత్రం ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మధ్య... యుద్ధ వాతావరణం జరిగిన నేపథ్యంలో... ఈ ఆదివారం జరిగే మ్యాచ్ ను చూడకూడదని నిర్ణయం తీసుకున్నారని స్పష్టం చేస్తున్నారు.

# ఆసియా కప్‌లో టీమిండియా బోణీ



మనగళం : ఆసియా కప్‌లో తొమ్మిదో టైటిల్ వేటను భారత జట్టు విజయంతో ఆరంభించింది. దుబాయ్‌లో బుధవారం జరిగిన తమ తొలి మ్యాచ్‌లో యూఏఈ జట్టును చిత్తుచిత్తుగా ఓడించి 9 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందుకుంది. బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలోనూ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన టీమిండియా, కేవలం 106 బంతుల్లోనే మ్యాచ్‌ను ముగించి టోర్నీలో తమ ప్రస్థానాన్ని ఘనంగా ప్రారంభించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్‌కు, స్పిన్నర్లు అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చారు. ముఖ్యంగా మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ (4/7) తన స్పిన్ మాయాజాలంతో యూఏఈ బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చాడు. అతనికి శివమ్ దూబె (3/4) కూడా తోడవడంతో యూఏఈ బ్యాటర్లు క్రీజులో నిలవలేకపోయారు. యూఏఈ జట్టులో ఓపెనర్లు అలీషాన్ షరాఫు (22), కెప్టెన్ మహమ్మద్ వసీం (19) మాత్రమే రెండంకెల స్కోరు చేయగలిగారు. ఒక దశలో 47 పరుగులకు 2 వికెట్లతో కాస్త మెరుగ్గా కనిపించిన యూఏఈ, ఆ తర్వాత కేవలం 10 పరుగుల వ్యవధిలోనే మిగిలిన 8 వికెట్లను కోల్పోయి 13.1 ఓవర్లలో 57 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం 58 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు యువ ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ మెరుపు ఆరంభాన్ని ఇచ్చారు. అభిషేక్ శర్మ (16 బంతుల్లో 30 పరుగులు) ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడగా, గిల్ (9 బంతుల్లో 20 నాటౌట్) కూడా దూకుడుగా ఆడాడు. వీరిద్దరి ధాటికి భారత్ కేవలం 4.3 ఓవర్లలోనే ఒక వికెట్ నష్టపోయి లక్ష్యాన్ని ఛేదించింది. బంతుల పరంగా టీ20 ఫార్మాట్‌లో భారత్‌కు ఇదే అత్యంత వేగవంతమైన విజయం కావడం విశేషం. అద్భుత బౌలింగ్‌తో యూఏఈ పతనాన్ని శాసించిన కుల్దీప్ యాదవ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

# ఆ ఐదు సిక్సర్ల వల్లే నా పెళ్లి జరుగుతుంది..

మనగళం : ఐపీఎల్-2023లో టీమిండియా యువ బ్యాటర్ రింకు సింగ్ కొట్టిన ఐదు సిక్సర్లు తన కెరీర్‌నే కాదు జీవితాన్ని కూడా మలుపుతిప్పాయి. నైట్‌కు నైటే స్టార్ అయిపోయాడు. తాజాగా ఓ యూట్యూబ్‌కు చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రింకు.. గుజరాత్ టైటాన్స్‌పై ఆడిన ఇన్నింగ్స్‌ను గుర్తు చేసుకున్నాడు. తనకు కాబోయే భార్య, ఉత్తర ప్రదేశ్ ఎంపీ ప్రియ సరోజ్‌తో పెళ్లికి కూడా ఆ సిక్సర్లే సాయపడ్డాయని చెప్పాడు. కొంతకాలంగా ప్రేమలో ఉన్న రింకు, ప్రియ ఇటీవల ఎంగేజ్‌మెంట్ చేసుకున్న విషయం తెలిసిందే. 'ఆ ఇన్నింగ్స్ తర్వాత ప్రియ నాకు ఫోన్ చేసింది. మాట్లాడుతూనే భావోద్వేగానికి గురై ఏడ్చేసింది. ఆ రోజు నాకు చాలా స్పెషల్. ఆ సిక్సర్లు కొట్టిన తర్వాతే ప్రజలు నా గురించి తెలుసుకోవడం ప్రారంభించారు. చాలా విషయాలు సులభయ్యాయి. అందులో నా పెళ్లి కూడా ఉంది. అప్పటికీ ప్రియ తండ్రికి నేనెవరో తెలియదు. ఆయనికి క్రికెట్‌పై ఆసక్తి లేదు.'అని తెలిపాడు. ఆ ఇన్నింగ్స్ తన జీవితాన్ని మార్చేసిందని, రాత్రికి రాత్రే అంతా మారిపోయిందన్నాడు. 'నాకు లైఫ్ చేజింగ్ మూమెంట్ అది. నా కష్టానికి ప్రతిఫలం ఆ మ్యాచ్ వల్ల లభించింది. గుర్తింపు వచ్చింది. అభిమానులు పెరిగారు. రాత్రికి రాత్రే అంతా మారిపోయింది. ఆ రోజు పేరు, ఫాలోవర్లు, అన్నీ ఇచ్చింది.'అని రింకు ఆ ఇన్నింగ్స్ గుర్తు చేసుకున్నాడు. ప్రస్తుతం రింకు యూఏఈలో జరుగుతున్న ఆసియా కప్ ఆడుతున్నాడు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310